నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | గురువారం 19-11-2026 THURSDAY 19-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 159 Issue : 159 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

మంచిమాట

ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం... ఎన్నటికీ శాశ్వతం కావు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న

తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్18: (నమస్తే హైదరాబాద్): ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణను తాము అమలు చేసి చూపించామని చెప్పారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.అసెంబ్లీ స్పీకర్, కేబినెట్ మంత్రులుగా దళితులకు

మిగతా 2లో...



భారత్ ఆర్థిక విపత్తు అంచున ఉంది

మేక్ ఇన్ ఇండియా విఫలమైంది

- భారత్ ఆర్థిక వ్యవస్థ పెను ప్రమాదంలో ఉందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు.

న్యూ ఢిల్లీ :భారత్ ఆర్థిక వ్యవస్థ పెను ప్రమాదంలో ఉందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరిం చారు. దేశంలో భారీగా నిరుద్యోగం పెరిగిపోతుందని, విద్యా వ్యవస్థను నాశనమవు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర పథకాలైన మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండి యాలు దారుణంగా విఫలమయ్యాయని విమర్శిం చారు. దేశంలో ప్రైవేటు పెట్టుబడులు రావడం లేదన్న రాహుల్, కేవలం

మిగతా 2లో...



గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు

ఎక్కువ నష్టం జరుగుతోంది

- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్
- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ

హైదరాబాద్: (నమస్తే హైదరాబాద్): తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తు న్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో



మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా 2లో...

15 వేల కుటుంబాల

ఇళ్లు జోలికి రావద్దు

మియాపూర్ భూముల వేలాన్ని అడ్డుకుంటామన్న రాంచందర్ రావు



హైదరాబాద్: మియాపూర్‌లోని సర్వే నంబర్ 100, 101 పరిధి లో గల 550 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మియాపూర్‌లోని ఎం.ఏ. నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, దీప్తిశ్రీ నగర్ కాలనీలలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పర్యటించారు. తమ నివాసాలను కోల్పోతామన్న భయాందోళనలో ఉన్న స్థానిక ప్రజలతో మాట్లాడి వారికి అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఎన్ రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా న్యాయపరమైన చిక్కుల్లో ఉన్న ఈ 550 ఎకరాల భూమిపై ఇటీవల సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభు త్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములను వేలం వేసి అమ్ముకోవాలని చూడటం దా రుణం అన్నారు. ఈ భూమిలో దాదాపు 150 ఎకరాల భూమిలో 1983 నుంచే అధికారిక రిజిస్ట్రేషన్లు, హెచ్ఎండీఏ అప్రూ వ్డ్ లేఅవుట్లు, బ్యాంకు లోన్ల ద్వారా మధ్యతరగతి ప్రజలు నిర్మించుకున్న

మిగతా 2లో...

స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు

దిశానిర్దేశం

కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు

ఐక్యతతో ముందుకు సాగాలి.. పొత్తు ధర్మం పాటించాలి



అమరావతి, (నమస్తే హైదరాబాద్): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పంచాయతీ ఎన్నికలు, రెండో దశ పట్టణ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించిన ఆయన.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల శాతం కంటే ఇప్పుడు గణనీయంగా ఎక్కువ ఓట్లు సాధించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కూటమి బలాన్ని నిరూపించుకోవడానికి మంచి అవకా శమని పేర్కొన్నారు.కూటమి పార్టీల మధ్య ఐక్యత శాశ్వతంగా ఉండాలని చంద్రబా బు స్పష్టం చేశారు.

మిగతా 2లో...

సిద్దిపేటలో భారీగా నిరసన ఫ్లెక్సీలు

- గతంలో ఇచ్చిన హామీలు ఏమైయ్యాయి సీఎం గారు!
- సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో వినూత్న రీతిలో నియోజక ప్రజలు స్వాగతం ఏర్పాటు చేశారు. గతంలో ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నిస్తున్నారు.

సిద్దిపేట (నమస్తే హైదరాబాద్): సీఎం రేవంత్ రెడ్డి గురువారం సిద్దిపేటలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఓవైపు అధికారులు భారీ ఏర్పాటు చేస్తుంటే.. మరోవైపు సిద్దిపేట ప్రజలు వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు ఏమైందని ఫ్లెక్సీల రూపంలో వారు ప్రశ్నిస్తున్నారు. ఏయే హామీలు అమలు కాలేదో వివరిస్తూ



ముఖ్యమంత్రి సిద్దిపేట ప్రజలు ఫ్లెక్సీలతో స్వాగతం సిద్ధం చేశారు. ఆగిపోయిన పనులు, రద్దైన పథకాలు కొనసాగించాలని ఆ ఫ్లెక్సీలతో తెలిపారు.పిల్లర్స్?తో ఉన్న వెటర్నరీ కళాశాల "నన్ను ఎప్పుడు ప్రారంభం చేస్తావ్" అంటూ కళాశాల ఆవేదన ఒక వైపు, మరోవైపు రద్దు చేసిన కళాశాలను తిరిగి

మిగతా 2లో...

ఓటు నమోదుకు మరో అవకాశం ఎస్ఐఆర్ గడువు

మరోసారి పొడిగింపు

- డిసెంబరు 22 వరకు పొడిగింపు
- తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో
- 2.70 కోట్ల ఓట్లతో తుది జాబితా



హైదరాబాద్: (నమస్తే హైదరాబాద్): రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబరు 10తో ముగియాల్సిన ఎస్ఐఆర్‌ను డిసెం బరు 22 వరకు పొడిగించారు. ఓటు నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించారు.రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబరు 10తో ముగియాల్సిన ఎస్ఐఆర్ డిసెంబరు 22 వరకు పొడిగించారు. ముసాయిదాలో పేరు లేని అర్హుల ఓటు

మిగతా 2లో...

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్

ఎందుకు మౌనంగా ఉంది



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ జలాల వివాదంపై కవిత స్పందన రేవంత్ రెడ్డి అనుమతితోనే ఈ పనులు జరుగు తున్నా యా అని నేరుగా ప్రశ్న భారీ నిర్మాణ పను లపై ప్రభుత్వానికి కనీస నిఘా సమాచారం లేదా అని నిలదీత నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు

మిగతా 2లో...

4.63 లక్షల మందికి పెన్షన్లు.. పారదర్శకంగా

లబ్ధిదారుల ఎంపిక



వరంగల్, (నమస్తే హైదరాబాద్): రాష్ట్రంలో 4.63 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ పెన్షన్ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లా సంగెం మండలం స్టేషన్ చింతలపల్లి టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ వద్ద రూ. 45 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇంట్లో ఆడ కూతురు సంతోషంగా ఉండాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆరాటమని చెప్పారు.

మిగతా 2లో...

బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం మానుకోవాలి

: నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్



హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్): 'తెలంగాణ నదీ జలాల్లో చుక్క నీటి వాటాను కూడా వదులుకోం. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుంది. మేం వచ్చాకనే తెలంగాణ ఎక్కువ నీళ్లను వినియోగించుకుంటోంది. బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం మానేయాలి' అంటూ నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. 'బీఆర్ఎస్. తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెబు తోంది. కేటీఆర్ మాటలు తీవ్రంగా ఖండిస్తు న్నాను. కేంద్ర జల్ జీవన్ మంచి నీటి పథకం కింద ఏపీ.. 1.8 లు తరలించే పనికి శ్రీకారం చుట్టింది. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం. దీని పై కేంద్రానికి, కేఆర్ఎంబీకి

మిగతా 2లో...

2లో

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సంపాదకీయం

మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక అంతరాయం..

డిజిటల్ ప్రపంచానికి హెచ్చరిక



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు ఆధారపడుతున్న మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం డిజిటల్ వ్యవస్థల విశ్వసనీయతపై మరోసారి చర్చకు దారితీసింది. నిత్య జీవితంలో భాగంగా మారిన ఈ సేవల్లో అంతరాయం ఏర్పడితే వ్యక్తిగత వినియోగదారుల నుంచి పెద్ద పెద్ద సంస్థల వరకు తీవ్ర ప్రభావం పడుతుందనేది తాజా ఘటనతో స్పష్టమైంది. కార్యాలయ పనులు, సమాచార మార్పిడి, ఆన్‌లైన్ సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలు ఇలా అనేక రంగాలు డిజిటల్ సేవలపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక లోపాలు ఏర్పడటం సాధారణ సమస్యగా చూడలేం.మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచస్థాయి సంస్థల సేవల్లో అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ఒక్క దేశానికే పరిమితం కాకుండా అనేక దేశాల్లోని వినియోగదారులకు చేరుతుంది. ఉద్యోగులు తమ విధులను నిర్వహించలేకపోవడం, సంస్థల మధ్య సమాచార ప్రసారం నిలిచిపోవడం, సమావేశాలు వాయిదా పడటం, కీలకమైన పనులు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. డిజిటల్ వ్యవస్థలపై అతిగా ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అంతరాయాలు ఆర్థిక కార్యకలాపాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా దాని నిర్వహణలో అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ అంతే కీలకం.ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు ఆధారపడుతున్న మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం డిజిటల్ వ్యవస్థల విశ్వసనీయతపై మరోసారి చర్చకు దారితీసింది. నిత్య జీవితంలో భాగంగా మారిన ఈ సేవల్లో అంతరాయం ఏర్పడితే వ్యక్తిగత వినియోగదారుల నుంచి పెద్ద పెద్ద సంస్థల వరకు తీవ్ర ప్రభావం పడుతుందనేది తాజా ఘటనతో స్పష్టమైంది. కార్యాలయ పనులు, సమాచార మార్పిడి, ఆన్‌లైన్ సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలు ఇలా అనేక రంగాలు డిజిటల్ సేవలపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక లోపాలు ఏర్పడటం సాధారణ సమస్యగా చూడలేం.మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచస్థాయి సంస్థల సేవల్లో అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ఒక్క దేశానికే పరిమితం కాకుండా అనేక దేశాల్లోని వినియోగదారులకు చేరుతుంది. ఉద్యోగులు తమ విధులను నిర్వహించలేకపోవడం, సంస్థల మధ్య సమాచార ప్రసారం నిలిచిపోవడం, సమావేశాలు వాయిదా పడటం, కీలకమైన పనులు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. డిజిటల్ వ్యవస్థలపై అతిగా ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అంతరాయాలు ఆర్థిక కార్యకలాపాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా దాని నిర్వహణలో అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ అంతే కీలకం.అంతరాయం ఏర్పడినప్పుడు దాని ప్రభావాన్ని తగ్గించేందుకు సంస్థలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఒకే సాంకేతిక వ్యవస్థపై ఆధారపడటం వల్ల సమస్య తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయం లేక పనులు నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే సమాచార భద్రత, ప్రత్యామ్నాయ సర్వర్లు, ఇతర సమాచార మార్పిడి మార్గాలు, అత్యవసర సేవల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు అవసరం. సాంకేతిక లోపాలు పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా వాటి ప్రభావాన్ని తగ్గించుకోవడం మాత్రం ప్రణాళికాబద్ధమైన చర్యలతో సాధ్యమవుతుంది.డిజిటల్ సేవలు అందించే సంస్థలు తమ వ్యవస్థలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, కొత్త మార్పులు చేపట్టే ముందు సమగ్ర పరీక్షలు నిర్వహించాలి. వినియోగదారులకు సేవల్లో అంతరాయం ఏర్పడినప్పుడు సమస్యకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. లోపం ఎక్కడ ఏర్పడింది, దాన్ని ఎలా పరిష్కరిస్తున్నారు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఏ చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలను తెలియజేయడం సంస్థల బాధ్యత. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి సేవల నాణ్యతతో పాటు జవాబుదారీతనం కూడా అవసరం.భారత్ కూడా డిజిటల్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, విద్య, వైద్యం, రవాణా, వ్యాపార రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమవుతోంది. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెరుగుతున్నాయి. అయితే, కీలకమైన వ్యవస్థలు విదేశీ సాంకేతిక సంస్థలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశాలను కూడా గుర్తించాలి. డిజిటల్ సేవలు నిలిచిపోయినప్పుడు ప్రజలకు అవసరమైన సేవలు అందకుండా పోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉండాలి.ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ఆసుపత్రులు, విమానయాన సంస్థలు, విద్యాసంస్థలు తమ కీలక సమాచారాన్ని భద్రంగా నిల్వ చేసుకోవడంతో పాటు అవసరమైనప్పుడు వినియోగించుకునే ప్రత్యామ్నాయ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని పరిస్థితుల్లోనూ అత్యవసర కార్యకలాపాలు కొనసాగించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలి. సమాచారాన్ని ఒకే వేదికలో భద్రపరచడం కాకుండా అవసరమైన చోట ఇతర వ్యవస్థలకు మారే వెసులుబాటు ఉండాలి. దీనివల్ల సాంకేతిక సమస్యలు ఏర్పడినా పూర్తిస్థాయిలో సేవలు నిలిచిపోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.అదే సమయంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. మన అవసరాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్, డిజిటల్ సేవలు రూపొందించుకోవడం, వాటి నిర్వహణకు నిపుణులను తయారు చేయడం, సమాచార భద్రతకు పటిష్టమైన విధానాలను అమలు చేయడం కీలకం. విదేశీ సంస్థల సేవలను వినియోగించుకోవడంలో తప్పులేదు. కానీ వాటిపై పూర్తిగా ఆధారపడకుండా స్వతంత్రంగా కీలక సేవలను నిర్వహించగల సామర్థ్యం దేశానికి ఉండాలి. సాంకేతిక రంగంలో స్వావలంబన సాధించడం దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనకరం.డిజిటల్ విప్లవం ప్రజల జీవితాలను సులభతరం చేస్తోంది. అయితే సాంకేతిక సౌకర్యాల విస్తరణతో పాటు వాటి వల్ల ఎదురయ్యే ప్రమాదాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం కూడా అవసరం. మైక్రోసాఫ్ట్ సేవల్లో ఏర్పడిన అంతరాయం ఒక సంస్థ సమస్యగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ వ్యవస్థలపై ఆధారపడుతున్న తీరుకు హెచ్చరికగా భావించాలి. సాంకేతికతను స్వీకరించడమే కాకుండా, సంక్షోభ సమయంలోనూ వ్యవస్థలు పనిచేసేలా బలమైన ప్రత్యామ్నాయాలను నిర్మించుకోవాలి. డిజిటల్ పురోగతి అంటే వేగం, సౌకర్యం మాత్రమే కాదు.. అంతరాయాలను తట్టుకునే సామర్థ్యం, భద్రత, విశ్వసనీయత కూడా. ఈ పాఠాన్ని ప్రభుత్వాలు, సంస్థలు, సాంకేతిక రంగం గుర్తించి భవిష్యత్తుకు సిద్ధపడాలి.

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న

రాజకీయ ప్రాధాన్యత కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీగా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ ఎస్సీ, ఎస్టీలకు వీసీ పదవులు కట్టబెడుతున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీల కోసమే వినియోగిస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు నేపథ్యంలో రేవంత్ సర్కార్‌ను ఫగ్గన్ సింగ్ కులస్తే కమిటీ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తోపాటు కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారత్ ఆర్థిక విపత్తు అంచున

అదానీ, అంబానీ లాంటి బడా వ్యాపారవేత్తలు మాత్రమే ఎందుకు ఎదుగుతున్నారని ప్రశ్నించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.”చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి. కానీ, దురదృష్టవశాత్తూ ఆ వెన్నెముక ఇప్పుడు విరిగిపోయింది. గౌతమ్ అదానీ, ముకేశ్? అంబానీలతో సహా కేవలం కొన్ని పెద్ద వ్యాపార సమూహాలు మాత్రమే విస్తరిస్తున్నాయి. కానీ, చిన్న వ్యాపారాలు మాత్రం ఇబ్బందులు పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎంతో శ్రమతో నిర్మించిన ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. బలమైన ఉత్పాదక రంగం లేకుండా దేశం అభివృద్ధి చెందడం కష్టం. దాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది.”
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్? అగ్రనేత’ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించడమే మా లక్ష్యం’గడిచిన రోజుల్లో దిల్లీతో సహా దేశంలోని కొన్ని ప్రాంతాల్లో చెలరేగిన విద్యార్థి నిరసనల గురించి రాహుల్? గాంధీ ప్రస్తావించారు. ఆ నిరసనలు ఆకస్మికమైనవి కావని, దాదాపు దశాబ్ద కాలంగా రాజకీయ, ఆర్థిక అధికార కేంద్రీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనల్లో భాగమని వ్యాఖ్యానించారు. సమాజంలో జరుగుతోన్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి భారత యువత ఏకమయ్యారని, విద్యార్థి ఉద్యమాన్ని లేపనెత్తారని చెప్పారు. అలాగే, ఎన్నికల అవకతవకలు భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీశాయని రాహుల్? ఆరోపించారు. దానిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్‌ను తొలగించడం కూడా ఒకటని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం సాయంతోనే అధికార బీజేపీ దేశంలో ఓటుచోరీకి పాల్పడుతోందని రాహుల్? ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 2024లో ఓటు వేసిన సుమారు 14 కోట్ల మంది ప్రజలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ధ్వజమెత్తారు. అయితే, ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించడమే తమ లక్ష్యమని, ఆ లక్ష్యం దిశగా తమ పార్టీ పనిచేస్తోందని రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను ఇప్పటికే సేకరించామని తెలిపారు. అంతేకాదు, గతంలో బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడిన చాలామంది ఇప్పుడు ముందుకు వచ్చి కాంగ్రెస్‌తో సమాచారాన్ని పంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే

ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు.సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

సిద్దిపేటలో భారీగా

విద్యార్థులు గోడును వెళ్లబుచ్చుకున్నారు. శిల్పారామం, వెయ్యి పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, సిద్దిపేట ఇల్లంత కుంట రోడ్డు, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఇలా ఆగిపోయిన పనుల గురించి ప్లెక్సీల్లో ప్రదర్శించారు. సీఎం సిద్దిపేటకు వస్తున్న సందర్భంగా ఈ ప్లెక్సీల ప్రదర్శన ఆసక్తిగా మారింది.సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సైతం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చి రావాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.భారీగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలుమరోవైపు రేపు సిద్దిపేట వస్తున్న రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించనున్నారు. రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రూ.92.98 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.దుబ్బాక, సిద్ధిపేట నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

4.63 లక్షల మందికి పెన్షన్లు..

మహిళా సంఘాలకు మ్యారేజ్ ఫంక్షన్ హాల్స్ ఇస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులతోపాటు పథకాలన్నీ మహిళల పేరు మీదే ఇస్తున్నామని మంత్రి సీతక్క వివరించారు. కేవలం ఈ మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.75 వేల కోట్లు రుణాలు ఇచ్చామని గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్స్‌తోపాటు 300 ప్రాంతాల్లో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఇచ్చామని అన్నారు.మేడారం జాతరలో వ్యాపారాల కోసం మహిళా సంఘాలకు రూ.3 కోట్లు ఇస్తే.. వారు రూ.9 కోట్లు సంపాదించారని సోదాహరణంగా మంత్రి సీతక్క వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎం ప్రాజెక్టు కింద రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సభలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎంపీ కడియం కావ్య, గ్రంథాలయం సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, కలెక్టర్ సత్య శారదతోపాటు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం

మా అభ్యంతరాలు చెప్పాం. ఆ పనులు ఆపించడానికి అన్నీ విధాలుగా ప్రయత్నిస్తున్నాం. మేము మీలా ఏపీ పార్టీలు, నేతలతో లాలూచీ పడే వ్యక్తులం కాదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కృష్ణా జలాలను ఏపీయే ఎక్కువగా వినియోగించుకుంది. కృష్ణా నుంచి ఏపీ 4460 లు తరలిస్తే తెలంగాణ 1993 లు మాత్రమే వినియోగించుకుంది. మేం వచ్చాక ఏపీ 98.16లు తరలిస్తే.. తెలంగాణ 122.74 వినియోగించుకుంది. ఏపీ కంటే తెలంగాణయే 24 అధికంగా వినియోగించుకుంది. బీఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలి’ అంటూ మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి.. సోనియా ఆత్మకథపై కేటీఆర్ చేసిన విమర్శలకు సమాధానం చెప్పారు. ‘సోనియా గాంధీ లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదు. తెలంగాణ సోనియా గుండెల్లో ఉన్నందుకే రాష్ట్ర ఏర్పాటు జరిగింది. మీ పదవులు, ఆస్తులు, సంపద అంతా సోనియా తెలంగాణ ఇవ్వడం వల్లనే. అది మీ నాన్న అసెంబ్లీలో కూడా చెప్పారు’ అంటూ ఆక్షేపించారు.

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్

ది
సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా? అని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా? అంటూ మండిపడ్డారు.

15 వేల కుటుంబాల

ఇళ్లు ఉన్నాయని స్పష్టం చేవారు. అలాగే జీవో నంబర్ 58, 59, 60ల కింద పేదలు క్రమబద్ధీకరించుకున్న 68 గజాల స్థలాలు, బస్తీలలో దాదాపు 10 నుంచి 15 వేల కుటుంబాలు దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నాయని పేర్కొన్నారు. 30 ఏళ్లకు పైగా వారి స్వాధీనంలో ఉన్న ఈ 150 ఎకరాల భూమి, ఇళ్లు కచ్చితంగా ఆయా కుటుంబాలకే చెందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం వాటి జోలికి వెళ్లకూడదని డిమాండ్ చేశారు.

ఓటు నమోదుకు మరో అవకాశం

సీఈవో పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు మార్లు పొడిగించారు.రాష్ట్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల కమిషన్ మరోసారి పొడిగించింది. ఈనెల 30తో ముగియాల్సిన ఎస్ఐఆర్ ప్రక్రియను డిసెంబరు 22 వరకు పొడిగించింది. ఆగస్టు 17న ప్రకటించిన ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ మరో అవకాశం ఇచ్చింది.ముసాయిదా జాబితా నుంచి ఓటు తొలగించిన వారికి ఈనెల 30 వరకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి డిసెంబరు 10 వరకు వాటిని పరిష్కరిస్తారు. ఆగస్టు 17 నుంచి నోటీసుల ప్రక్రియను ఈనెల 26 వరకు ముగించాల్సి ఉండగా డిసెంబరు 15 వరకు పొడిగించారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, దిల్లీ, నాగాలాండ్, హరియాణా, జార్ఖండ్‌లోనూ ఎస్ఐఆర్ గడువు పొడిగించారు.మరోవైపు రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే దాదాపు కొలిక్కి వచ్చింది. సుమారు 70 లక్షల ఓట్లు తగ్గి దాదాపు 2.70 కోట్ల ఓట్లతో తుది జాబితా సిద్ధమైంది. అనర్హులుగా ప్రకటించిన ఓటర్లలో ఎక్కువగా మరో చోట ఓటు ఉన్న వారేనని అధికారులు తెలిపారు.అర్హులైన ఓటర్లు గతంలో ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వలేకపోతే ఇప్పటికైనా సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మరింత సమాచారం, సహాయం కోసం స్థానిక బీఎల్ఓను లేదా 1950 టోల్‌ఫ్రీనంబరును సంప్రదించాలని సీఈవో చెప్పారు. డిసెంబరు 22 వరకు నోటీసులు, అభ్యంతరాలు, కొత్త దరఖాస్తుల క్లియర్‌కు గడువు ఉందన్నారు.

స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు

పొత్తు ధర్మానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఎన్నికలోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఏ ఒక్క వార్డులో ఓటమి ఎదురైనా అందుకు గల కారణాలను విశ్లేషిస్తానని తెలిపారు. గ్రామాల్లో, నియోజకవర్గాల్లో నాయకుల మధ్య ఉన్న ఐక్యతను పరిశీలించి, దానికి అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాజకీయ ముసుగులో వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యవహరించే వారికి ప్రజలే తగిన సమాధానం చెప్పేలా వాస్తవాలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

గిగ్ కార్మికులకు సంక్షేమ రక్షణ

డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న కొద్దీ గిగ్ కార్మికుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఆన్‌లైన్ వేదికల ద్వారా ఆహారం, సరుకులు, ప్రయాణ సేవలు అందిస్తున్న డెలివరీ సిబ్బంది, డ్రైవర్లు నగర జీవనంలో కీలక భాగంగా మారారు. వినియోగదారులకు తక్కువ సమయంలో సేవలు అందిస్తూ, డిజిటల్ వ్యాపార వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న వీరి జీవితం మాత్రం అనేక సమస్యలతో నిండి ఉంది. స్వేచ్ఛగా పనిచేసే అవకాశమున్నప్పటికీ ఆదాయ భద్రత, ఉద్యోగ రక్షణ, ఆరోగ్య సంరక్షణ, ప్రమాద బీమా వంటి కనీస సదుపాయాలు లేకపోవడం ఆందోళనకరం. గిగ్ కార్మికుల సంక్షేమం, భద్రతపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గిగ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ఈ రంగంలో కీలక మార్పులకు నాంది పలికే అవకాశం ఉంది. కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు, ప్రమాద బీమా, ఆరోగ్య సంరక్షణ, ప్రసూతి ప్రయోజనాలు, పింఛన్ వంటి సదుపాయాలను కల్పించడం అభినందనీయం. అయితే ఈ ప్రయోజనాలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి కార్మికుడికి అందాలి. చట్టం అమలులో పారదర్శకత ఉండాలి. కార్మికుల సమస్యలను పరిష్కరించే వ్యవస్థ సమర్థంగా పనిచేయాలి. డిజిటల్



వేదికల ద్వారా ఉపాధి పొందుతున్న వారిని కేవలం సేవలందించే వ్యక్తులుగా కాకుండా, హక్కులు కలిగిన కార్మికులుగా గుర్తించాలి.గిగ్ కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలవాలి. ఉపాధి కల్పించే సంస్థలు తమ బాధ్యతలను గుర్తించి కార్మికుల భద్రతకు సహకరించాలి. ప్రభుత్వం, సంస్థలు, కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ చట్టం ఆశించిన ఫలితాలను అందిస్తుంది. ఆధునిక ఉపాధి విధానాల్లో కార్మికులకు గౌరవం, ఆర్థిక భరోసా, సామాజిక రక్షణ కల్పించడం సమాజ బాధ్యత. వారి శ్రమతో నడుస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి కుటుంబాలకు భద్రమైన భవిష్యత్తు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.**డిజిటల్ కార్మికులకు భరోసా.. సంక్షేమమే లక్ష్యం**తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల కోసం తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసే విధంగా ఉంది. సుమారు ఆరు లక్షల మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యం పెద్దదే. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కార్మికుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రతి కార్మికుడికి చట్టం ద్వారా కల్పించే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి. ప్రమాదాలు జరిగినప్పుడు, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు, కుటుంబంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రభుత్వం అందించే సహాయం వారికి అండగా నిలవాలి.సంక్షేమ నిధి నిర్వహణలో జవాబుదారీతనం ఉండాలి. ఆన్‌లైన్ వేదికల లావాదేవీలపై విధించే సెస్ ద్వారా సమకూరే నిధులు కార్మికుల ప్రయోజనాలకే వినియోగించాలి. నిధుల వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అర్హులైన వారికి సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి. కార్మికులు తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సరళమైన విధానాలను రూపొందించాలి. డిజిటల్ వేదికలపై పనిచేసే వారికి డిజిటల్ విధానంలోనే సంక్షేమ సేవలు అందుబాటులోకి తీసుకురావడం సముచితం.**శ్రమకు గౌరవం.. కుటుంబాలకు భరోసా**గిగ్ కార్మికులు ప్రతిరోజూ రోడ్లపై ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వాతావరణ పరిస్థితులు, రహదారి ప్రమాదాలు,

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సిద్దిపేట ప్రజలకు హరీష్ రావు క్షమాపణ చెప్పాలి

- 59 జీవో పేరుతో దళితుల భూములు లాక్కొని ఒకే ప్రాజెక్టుకు రెండు రకాల పరిహారాలు ఇచ్చారు
- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లేని గ్రామాల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు
- మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):సిద్దిపేట నియోజకవర్గంలో పదేళ్ల పాటు మంత్రిగా, సుమారు 30 ఏళ్లుగా ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన ప్రజలకు మాజీ మంత్రి హరీష్ రావు క్షమాపణ చెప్పాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. 59 జీవో పేరుతో దళితుల భూములను హరీష్ రావు, ఆయన అనుచరులు లాక్కున్నారని ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటోందని హరీష్ రావు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారని విమర్శించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నర్మెట్ట గ్రామంలో సుమారు రూ.300 కోట్లతో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తోందని తెలిపారు. మరోవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు సంబంధించి కాలువల నిర్మాణం పూర్తి చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. అంతేకాకుండా అంతగిరి ప్రాజెక్టు విషయంలో సిరిసిల్ల నియోజకవర్గంలోని అంతగిరి ప్రాంత రైతులకు ఒక రకమైన పరిహారం, సిద్దిపేట నియోజకవర్గంలోని అల్లీపూర్ రెవెన్యూ పరిధి గ్రామాల రైతులకు మరో రకమైన పరిహారం ఇచ్చి చిన్నకోడూరు మండల రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేశారని, వడ్డీతో సహా రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ చేయలేకపోయారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల భారంతో ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు సుమారు రూ.26 వేల కోట్ల రుణమాఫీ చేపట్టారని పేర్కొన్నారు. చిన్నకోడూరు మండలంలో మొత్తం 28 గ్రామపంచాయతీలు ఉండగా, కేవలం ఏడు, ఎనిమిది గ్రామాల్లో మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి మిగతా గ్రామాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు లేని గ్రామాల్లో హరీష్ రావుకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని స్పష్టం చేస్తూ, ఈ సవాల్‌ను స్వీకరించే ధైర్యం హరీష్ రావుకు, ఆయన అనుచరులకు ఉందా అని ప్రశ్నించారు. గతంలో చేసిన తప్పులకు బాధ్యత వహిస్తూ సిద్దిపేట ప్రజలకు హరీష్ రావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మీసం మహేందర్ యాదవ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పరశురాం, సీనియర్ నాయకులు పొన్నాల రాజేష్, ఉడుత జయంత్, అంతగిరి చంద్రశేఖర్, కాల్వ జగన్, గొట్టిపర్తి చందు తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ నగర్ ఫేస్--3లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు.. కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు కృషి చేస్తాం: ఆకారపు అరుణ్ పటేల్



- కాలనీవాసుల విజ్ఞప్తిపై క్షేత్రస్థాయిలో పరిశీలన.. ఎస్టిమేషన్ సిద్ధం చేయించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

వెంకట్ రెడ్డి నగర్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):బాలకృష్ణ నగర్ ఫేస్--3 కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ హామీ ఇచ్చారు. కాలనీలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ అధ్యక్షురాలు వీణ గోపాల్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన ఆకారపు అరుణ్ పటేల్ సంబంధిత అధికారులతో పాటు రవీందర్ రెడ్డిని తీసుకుని కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, కాలనీవాసులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఎస్టిమేషన్ సిద్ధం చేయించారు.ఈ పనులకు నిధులు మంజూరు చేయించే దిశగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డితో మాట్లాడి, సంబంధిత పనులకు శాంక్షన్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అరుణ్ పటేల్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ నగర్ ఫేస్--2 అధ్యక్షుడు కాసింగౌడ్, గౌరవ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు స్వామి, షబీర కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ అశ్వక్, శంకర్, నాగరాజు, సతీష్, చంద్రమోహన్, రఘు, పాషా, నవీన్, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఆకారపు అరుణ్ పటేల్‌కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. మూడు నెలల్లోనే జాహిద్ నగర్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

- రూ.27 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం.. నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశం



ఉప్పల్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల్లోనే జాహిద్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన హామీని నిలబెట్టుకున్నారు. ఉమ్మడి చిలకనగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ డివిజన్ జాహిద్ నగర్‌లో రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. జాహిద్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మిస్తామని మూడు నెలల క్రితం ఇచ్చిన హామీ మేరకు నిర్దిష్ట సమయంలోనే పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. కాలనీవాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, ఏదుల్ల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, ఫారూక్, ఓబేద్, ఆజాద్, శ్యామ్, బాలు యాదవ్, సాయి టవర్ అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు సురేష్, శ్రీ నికేతన్ అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు మోహన్, వేద సింధు, శ్రీకాంత్ రెడ్డి, సునీల్ రావు, మురళి, భాస్కర్ రెడ్డి, హనుమంతు రెడ్డి, రామ్ రెడ్డి, రాము, మీనేష్, ఇక్బాల్, ప్రకాష్ రావు, సత్యనారాయణ, గంగ స్వామి, విజయ్, రఘునందన్, సమద్ భాయ్, మీరాజ్, ముజీబ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ వరల్డ్ మానవ హక్కుల మండలి తెలంగాణ డైరెక్టర్ గా సురేష్ గుప్తా వీరమళ్ల నియామకం

- మానవ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తా: సురేష్ గుప్తా



హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హెడ్ వరల్డ్ మానవ హక్కుల మండలి తెలంగాణ రాష్ట్ర సంచాలకుడిగా సురేష్ గుప్తా వీరమళ్ల నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంస్థ అధ్యక్షుడు మాధవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా సురేష్ గుప్తా వీరమళ్ల మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన సంస్థ అధ్యక్షుడు మాధవ్‌కు, తన నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, హక్కులకు భంగం కలిగిన బాధితులకు అండగా నిలిచి వారికి న్యాయం జరిగేలా నిరంతరం పోరాడుతానని పేర్కొ న్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగినప్పుడు సంస్థ తరఫున ధైర్యంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు.తనకు అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తున్నానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.
ఈ సందర్భంగా సంస్థ సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు సురేష్ గుప్తా వీరమళ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం కేసీఆర్ బయటకు రావాలి

- సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి బాధిత గ్రామాల అభివృద్ధికి నిధులు సాధించాలి
- నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కేసీఆర్‌తో కలిసి పోరాడేందుకు సిద్ధం
- ముంపు గ్రామాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలి
- తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మధ్యకు రావాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న ముంపు బాధితుల అభివృద్ధి కోసం కేసీఆర్‌తో కలిసి పనిచేసేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దిపేట జిల్లాకు వస్తున్న నేపథ్యంలో మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను కేసీఆర్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన నిధులు సాధించేందుకు చొరవ చూపాలన్నారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను రాజకీయాలకు వాడుకోవడం మానుకుని, వారి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులను పరామర్శించేందుకు కేటీఆర్ కూడా వస్తానని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పునరావాస గ్రామాల ప్రజల్లో ఎన్నో ఆశలు కల్పించి తరలించినప్పటికీ, నేటికీ వారు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్‌పై నమ్మకంతో ఓటు వేసిన ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించారని, కానీ ఆయన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం బాధాకరమన్నారు. ప్రతిపక్ష నేతగా, కేబినెట్ హోదా కలిగిన నాయకుడిగా ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తెలుసుకోవాలని కోరారు.నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందని, ఇప్పటికైనా ముంపు గ్రామాల అభివృద్ధికి చొరవ తీసుకోవాలని అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు పరిహారంగా భావించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మల్లన్నసాగర్ నిర్వాసిత గ్రామాలకు అవసరమైన నిధులు మంజూరు చేయించాలని కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు.

నాచారం డివిజన్ 21 చర్చిల ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



- నూతన కమిటీ సభ్యులకు ముఖ్య అతిథి మేడల మల్లికార్జున్ గౌడ్ అభినందనలు

నాచారం, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):నాచారం డివిజన్ 21 పరిధిలోని చర్చిల ఫెలోషిప్ నూతన కమిటీని ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడల మల్లికార్జున్ గౌడ్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరుల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు, సేవాభావంతో సమాజ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సోదరభావం, మానవత్వం వెల్లివిరిసేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.ప్రెసిడెంట్ గా రెవరెండ్ విలియం,వైస్ ప్రెసిడెంట్ గాపాస్టర్ ప్రసాద్,సెక్రటరీ గా రెవరెండ్ డాక్టర్ లాజరస్,జాయింట్ సెక్రటరీ గా పాస్టర్ హేమంత్,సలహాదారులు, కమిటీ సభ్యులుగా రెవరెండ్ దొడ్ల విల్సన్, రెవరెండ్ ఎఫెన్, పాస్టర్ అభిషేక్, పాస్టర్ పాల్, పాస్టర్ తిమోతి, పాస్టర్ జోసెఫ్, పాస్టర్ సైమన్, సిస్టర్ ఆశాజ్యోతి, సిస్టర్ బాలమణి, బ్రదర్ మోజస్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మేడల మల్లి కార్జున్ గౌడ్ నూతన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్ర మాలకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.నూతన కమిటీ నాయకత్వంలో చర్చిల ఫెలోషిప్ మరింత అభివృద్ధి చెందాలని, క్రైస్తవ సోదరులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలం దించాలని పలువురు ఆకాంక్షించారు.

బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్మిక విభాగం సహ కన్వీనర్‌గా ఓర్సు శేఖర్ నియామకం

- కార్మికుల సంక్షేమానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా ఓర్సు శేఖర్



చిలుకానగర్, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):భారతీయ జనతా పార్టీ మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్మిక విభాగం సహ కన్వీనర్‌గా ఓర్సు శేఖర్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, రాష్ట్ర కార్మిక విభాగం కన్వీనర్ అందె శ్రీనివాస్, మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్మిక విభాగం కన్వీనర్ కర్నాటి యోగేశ్వర్ రెడ్డికి ఓర్సు శేఖర్ ధన్యవాదాలు తెలియజేశారు.తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, ఐక్యత కోసం పనిచేస్తానని తెలిపారు.
కార్మికులకు ఎదురయ్యే ఎలాంటి సమస్యనైనా పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా చిలుకా నగర్ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కార్మికుడికి అందేలా కృషి చేస్తానని, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా నిలుస్తానని ఓర్సు శేఖర్ స్పష్టం చేశారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

హబ్సీగూడలో అయ్యప్ప స్వాముల మహాపడి పూజలో పాల్గొన్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



- అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

హబ్సీగూడ, నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):హబ్సీగూడ డివిజన్‌లో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. అయ్యప్ప భక్తులు గౌతమ్ చిన్ను ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. పడి పూజ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అయ్యప్ప స్వాముల భక్తి, ఆధ్యాత్మిక నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు.
అనంతరం నిర్వాహకులు, అయ్యప్ప భక్తులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.

దుబ్బాక యువతరమా.. చలో సిద్దిపేట!

- సీఎం సభకు యువత భారీగా తరలిరావాలి.. సభను విజయవంతం చేయాలి
- యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బురాని శ్రీకాంత్ పిలుపు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):
దుబ్బాక నియోజకవర్గ యువత సత్తా చాటే సమయం ఆసన్నమైందని, గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని యూత్ కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఉపాధ్యక్షుడు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో దుబ్బాక నియో జకవర్గ యువత కీలక పాత్ర పోషించాలని కోరారు. యువతలో ఉన్న ఉత్సాహం, ఐక్యత, చైతన్యాన్ని చాటుతూ పెద్ద సంఖ్యలో సిద్దిపేటకు చేరుకుని సభకు మరింత జోష్ తీసుకురావాలని ఆకాంక్షించారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి యువత స్వచ్ఛందంగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నూతన పింఛన్లు మంజూరు. సీఎం, మంత్రి, ఎమ్మెల్యే, చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన సర్పంచ్ యాదగిరి



వేలేరు, నవంబర్,18, నమస్తే హైదరాబాద్:
వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాల యంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క మరియు ఎమ్మెల్యే కడియం శ్రీహరి నూతన పింఛన్లు మంజూరు చేసినందుకు సర్పంచ్ “బిల్లా యాదగిరి “ మరియు లబ్ధిదారులు సీఎం, మంత్రి, ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేసి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్త పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవతో వేలేరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 81 నూతన ఆసరా పింఛన్లు మంజూరు కావడం జరిగింది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందివ్వడం జరిగింది, ఇంకా 20 పింఛన్లు పరిశీలనలో ఉన్నాయి అర్హులైన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సహకారంతో పింఛన్ అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి , మంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ,సర్పంచ్ మరియు లబ్ధిదారులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకర్ ,జిపి కార్యదర్శి విజయ , సర్పంచులు శ్రీనివాస్, రాజు, అరుణ నాగరాజు, వార్డు సభ్యులు ప్రశాంత్, పర్వీన్, లక్ష్మీనారాయణ, చైతన్య, సురేష్,సునీల్, మరియు పెద్ద సంఖ్యలు లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన నేపథ్యంలో సిద్దిపేటలో ట్రాఫిక్ ఆంక్షలు

- 19న మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 8 గంటల వరకు వాహనాల మళ్లింపు
- బస్సులకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు.. ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసుల సూచన..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పట్టణంలో పర్యటించి బహిరంగ సభలో పాల్గొననున్న నేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సభకు వచ్చే ప్రజలకు, సాధారణ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు చర్యలు చేపట్టనున్నట్లు పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ బుధవారం స్థానిక మీడియాకు తెలిపారు.

■ సభకు వచ్చే బస్సులకు మార్గాలు

- వరంగల్, హనుమకొండ, హుస్నాబాద్, చేర్యాల, హైదరాబాద్, గజ్వేల్, యాదగిరిగుట్ట ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు రంగధాంపల్లి చౌరస్తా, వేములవాడ కమాన్, ఎల్లం ధాబా మీదుగా నాగదేవత ఆలయం వద్దకు చేరుకోవాలి.
- మెదక్, రామాయంపేట, దుబ్బాక ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు బూరుగుపల్లి, చిన్నగుండవెల్లి, బండచర్లపల్లి, గాడిచర్లపల్లి మీదుగా నాగదేవత ఆలయానికి చేరుకోవాలి.
- కరీంనగర్ నుంచి వచ్చే బస్సులు రంగీలా ధాబా, వేములవాడ కమాన్, ఎల్లమ్మ టెంపుల్, ఎల్లం ధాబా మీదుగా రావాలి.
- రాజన్న సిరిసిల్ల, వేములవాడ నుంచి వచ్చే బస్సులు ఎల్లం ధాబా మీదుగా నాగదేవత ఆలయానికి చేరుకోవాలి.

బస్సుల్లో వచ్చే ప్రయాణికులను నాగదేవత ఆలయం వద్ద దించిన అనంతరం పోలీసు శాఖ కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే బస్సులను నిలపాలి.

■ సాధారణ వాహనదారులకు ప్రత్యామ్నాయ మార్గాలు

- హైదరాబాద్–కరీంనగర్ మార్గం.. ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణించే వాహనాలు పట్టణంలోకి రాకుండా రింగ్ రోడ్డు మీదుగా వెళ్లాలి. పట్టణంలోకి రావాలనుకునేవారు రంగధాంపల్లి చౌరస్తా, బీజేఆర్ చౌరస్తా, న్యూ బస్టాండ్ మీదుగా చేరుకోవాలి.
- మెదక్, రామాయంపేట మార్గం.. సిద్దిపేట రూరల్ సర్కిల్, ఎన్సాన్‌పల్లి చౌరస్తా, బీజేఆర్ చౌరస్తా, న్యూ బస్టాండ్ మీదుగా పట్టణంలోకి రావాలి.
- ముస్తాబాద్ మార్గం.. రావురుకుల చౌరస్తా, పుల్లూరు, మల్యాల, రామంచ, ఇమాంబాద్ గ్రామాల మీదుగా ఎల్లం ధాబా, ఎల్లమ్మ టెంపుల్, వేములవాడ కమాన్, నర్సాపూర్ చౌరస్తా ద్వారా పట్టణంలోకి చేరుకోవాలి.
- సిరిసిల్ల, వేములవాడ మార్గం.. వేములవాడ కమాన్, నర్సాపూర్ చౌరస్తా మీదుగా పట్టణంలోకి రావాలి.

వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించు కోవాలని, నిర్ణయించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ కోరారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడ్డ హరీష్ రావు

- కమిషన్లు వచ్చే పనులే చేసి మిగతా అభివృద్ధి పనులను గాలికొదిలేశారు
- పదేళ్లు అధికారంలో ఉండి నిధులు తేలేని వారు.. నేడు అభివృద్ధిపై మాట్లాడటం విడ్డూరం..
- సిద్దిపేట సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
- సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):సిద్దిపేట అభివృద్ధి పేరుతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని, కమిషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇచ్చి, మిగతా అభివృద్ధి పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆరోపించారు. గురువారం సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ నేపథ్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు మంత్రిగా కీలక శాఖలు నిర్వహించిన హరీష్ రావు సిద్దిపేట అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇక అభివృద్ధి చేయడానికి పనులే లేవని చెప్పిన హరీష్ రావు, ఇప్పుడు నిధులు ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పనులకు ఎందుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించలేదో, అసంపూర్తిగా ఉన్న పనులను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లేదా సంబంధిత మంత్రులను కలిసి నిధులు మంజూరు చేయాలని హరీష్ రావు ఎప్పుడైనా కోరారా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అనుమతులు, నిధుల మంజూరు లేకుండానే కొందరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై పనులు ప్రారంభించి, ఇప్పుడు వాటికి నిధులు రావడం లేదని ఆరోపించడం సరికాదన్నారు. కోమటి చెరువు అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్పటికీ, శిల్పారామం నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులను సమానంగా చేపట్టకుండా, తమకు లాభదాయకమైన పనులకే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మీసం నాగరాజు యాదవ్ స్పష్టం చేశారు. ఈ నెల 19న సిద్దిపేటలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు జిల్లా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసం రాజు, ఒగ్గు కిసాన్, దొమ్మాట శ్రీనివాస్, తాళ్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట సమగ్ర అభివృద్ధికి 12 డిమాండ్లు

- పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిద్దిపేట జిల్లా ఫోరం బహిరంగ లేఖ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్):సిద్దిపేట జిల్లా సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిద్దిపేట జిల్లా ఫోరం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని కోరింది. ఈ మేరకు జిల్లా అభివృద్ధికి సంబంధించిన 12 ప్రధాన డిమాండ్లతో బుధవారం ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ విడుదల చేసింది. సిద్దిపేట జిల్లా విద్యా, వైద్య, పారిశ్రామిక, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, కేవలం హామీలకే పరిమితం కాకుండా కార్యాచరణతో కూడిన అభివృద్ధి
కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

■ జిల్లా ఫోరం ప్రధానంగా చేసిన 12 డిమాండ్లు ఇవే..

“సిద్దిపేట కేంద్రంగా అన్ని ఉన్నత విద్యా కోర్సులు అందుబాటులో ఉండేలా పూర్తిస్థాయి విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక క్యాన్సర్ ఆసుపత్రిని నెలకొల్పాలి. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన వెయ్యి పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన సిద్దిపేట మున్సిపాలిటీని విస్తరించి కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలి. వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎనిమిది వరుసల రహదారిగా విస్తరించాలి. పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు డ్రై పోర్టును ఏర్పాటు చేయాలి. సిద్దిపేట పట్టణాభివృద్ధి సంస్థ కు వెం టనే పాలకవర్గాన్ని నియమించి, సమగ్ర అభివృద్ధి కోసం రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలి. జిల్లా కేంద్రం చుట్టూ నిర్మిస్తున్న రింగ్ రోడ్డు పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలి. కొత్తపల్లి–మనోహరాబాద్ రైల్వే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేసి చర్లపల్లి టెర్మినల్‌తో అనుసంధానం చేయాలి. జిల్లా ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా జిల్లా కోర్టు భవన సముదాయాన్ని వెంటనే నిర్మించాలి. జిల్లా పరిషత్‌కు పూర్తిస్థాయి భవనాన్ని నిర్మించాలి. బీసీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం బీసీ భవనాన్ని ఏర్పాటు చేయాలి. జిల్లాలో వివిధ శాఖల పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నింటినీ గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలి”.
ఈ సందర్భంగా జిల్లా ఫోరం అధ్యక్షుడు వంగ రాంచంద్రారెడ్డి, సమన్వయకర్త తుమ్మనపల్లి శ్రీనివాసు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధి అనేది ఒక ప్రాంతానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, జిల్లా ప్రజల భవిష్యత్తు, యువత ఉపాధి, విద్యార్థుల ఉన్నత విద్య, పేదల వైద్య అవసరాలతో ముడిపడి ఉన్న కీలక అంశమని అన్నారు. ప్రభుత్వం ఈ 12 అంశాలను సానుకూలంగా పరిశీలించి, నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాసు, గుండ్ల జనార్దన్, అమ్మన చంద్రారెడ్డి, వీరారెడ్డి, బోయ రాములు, చొప్పదండి సుధాకర్, ముజఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ నిరంతర ప్రక్రియ: ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందిస్తామని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళ్యాణమండపంలో నిర్వహించిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్‌రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, డీసీలు శ్రీనివాస్, బాలకృష్ణ, ప్రాజెక్టు అధికారి సురేష్, సీనియర్ నాయకుడు మొవ్వ సత్యనారాయణ మియాపూర్, మాదాపూర్ సర్కిళ్ల పరిధిలోని 957 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులు, పైలేరియా, దయాలసిస్ బాధితులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పేదల సంక్షేమానికి ప్ర భుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. అర్హులైన వారెవరూ ఆం దోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫ లాలు అందిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అధికా రు లు,నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

రైతులకు అండగా ధర్మసాగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

● రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు పీఏసీఎస్ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు



ధర్మసాగర్ నవంబర్ 18 నమస్తే హైదరాబాద్ :ధర్మసాగర్: రైతులకు మద్దతుగా ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధర్మసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాచర్ల జ్యోతి ఏలీయా ప్రారంభించారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకం, కొనుగోలు, రవాణా తదితర ప్రక్రియలను సజావుగా నిర్వహించేందుకు పీఏసీఎస్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని, రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు అవసరమైన సహకారం అందిం చేందుకు సిబ్బంది, హమాలీలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొంతం కొమురమ్మ, పాలకవర్గ సభ్యులు మేకల సాంబరాజు, మాల్కిరెడ్డి మమత రణధీర్, ముజ్జు, చిలుక ప్రతిభ, జాలిగాపు కళ్యాణి శ్యామ్, బెల్లం ప్రేమ్ యాదవ్, పోలుమారి మౌనిక రణధీర్, పుట్ట లావణ్య ప్రదీప్, గ్రామ శాఖ అధ్యక్షులు గంటె సాంబరాజు, ఏనుమాముల డైరెక్టర్ ఎం.డి. సబెరా బేగం, యాసిన్ మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అలాగే పీఏసీఎస్ ధర్మసాగర్ డైరెక్టర్లు బొడ్డు లెనిన్, జంగా వీరయ్య, పీఏసీఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి, ధర్మసాగర్ పీపీసీ సెంటర్ ఇన్‌చార్జి బొడ్డు ప్రభుదేవ్ వంశీ, కార్యాలయ సిబ్బంది ఆవుల కుమారస్వామి, కలకోటి మురళీకృష్ణ, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.రైతుల పంటకు మద్దతు ధర, పారదర్శక కొనుగోళ్లు, సకాలంలో సేవలు అందించడమే లక్ష్యంగా ధర్మసాగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు..

ప్రభుత్వ భూములు అమ్మొద్దు.. ప్రజా అవసరాలకే కేటాయించాలి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు





నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని విక్రయించి సొమ్ము చేసుకోవడం కాకుండా ప్రజా అవసరాలకు వినియోగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు డిమాండ్ చేశారు. మియాపూర్ సర్వే నంబర్లు 100, 101లోని సుమారు 550 ఎకరాల ప్రభుత్వ భూములను విక్రయించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవికుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎం.ఏ. నగర్ కాలనీని సందర్శించి, ఇళ్లు కోల్పోయే ప్రమాదం ఎదుర్కొంటున్న బాధితులతో మాట్లాడారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వానికి దక్కిన విలువైన భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసం విక్రయించాలని చూడటం సరికాదన్నారు.మిగిలిన సుమారు 400 ఎకరాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలు, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు, పార్కులు ఏర్పాటు చేయడంతోపాటు నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలని సూచించారు. తరతరాలుగా నివసిస్తున్న పేదల ఇళ్లను తొలగిస్తే సహించబోమని హెచ్చరించారు.ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సంతకాలు సేకరించి ముఖ్యమంత్రి, గవర్నర్‌కు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే శేరిలింగంపల్లి నుంచే ఉద్యమం ప్రారంభించి రాష్ట్రవ్యాప్త పోరాటం చేపడతామని రామచంద్రరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు సింధు రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సీతారామ రాజు,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు విజయేందర్ సింగ్, కార్యదర్శి మాణిక్ రావు, రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ గౌడ్, రాఘవేంద్ర రావు, వసంత్ యాదవ్,నరేష్, టాక్ సభ్యులు బుచ్చి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గణేష్ ముదిరాజ్, రమేష్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, శ్రీనివాస్,కృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రాజు యాదవ్, రవి నాయక్, కిషోర్ , స్థానిక నాయకులు మన్యం, బాలు, ముకేష్, కిరణ్ , మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు
పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేలేరు మండలంలో నూతన పింఛన్ల అర్హత పత్రాల పంపిణీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

● పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న చేయూత పింఛన్లు





వేలేరు, నవంబర్ 18, నమస్తే హైదరాబాద్:హన్మకొండ జిల్లా, వేలేరు: పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఆసరా అవసరమైన నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల అర్హత పత్రాలను వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఘనంగా పంపిణీ చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన లబ్ధిదారులకు ఈ పత్రాలను అందజేశారు. ఎన్నో రోజులుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు నెలనెలా అందే పింఛన్ ఎంతో భరోసానిస్తుందని, వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవంగా జీవించేందుకు చేయూత పింఛన్లు దోహదపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపడుతోందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు గ్రామ సర్పంచ్ బిల్లా యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మురవత్ లక్ష్మణ్ నాయక్, మల్లికార్జున్, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో కిషన్ నాయక్, డిప్యూటీ సిఓ లక్ష్మీప్రసన్న, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎత్తరి గంగాధర్ జన్మదిన వేడుకలు



నమస్తే హైదరాబాద్, నవంబర్ 18(కూకట్ పల్లి): ఉమ్మడి వివేకానంద నగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎత్తరి గంగాధర్ జన్మదిన వేడుకలు పీజేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మిత్రులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు, మాజీ టీఎస్‌టీఎస్ చైర్మన్ పాటిమీద జగన్మోహన్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, దీనిబంధు కాలనీ అధ్యక్షుడు మహేంద్ర నాయక్, బీఆర్ఎస్వీ కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు దండుగుల అఖిల్, బీఆర్ఎస్వీ రంగారెడ్డి జిల్లా మాజీ వైస్ ప్రెసిడెంట్ దండుగుల శ్రీను, వ్యాపారవేత్త నాటకరి విట్టల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, మల్లి, బీజేవైఎం నాయకులు శ్రీనాథ్ చౌదరి, తిమ్మయ్య, అంజి, ఇర్ఫాన్, రాము, ఎల్లేష్ తదితరులు హాజరై ఎత్తరి గంగాధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మసీద్‌బండ మాధవ్ హిల్స్ పార్కులో ఆధునిక సదుపాయాలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : ఐటీ ఉద్యోగులు, ఫ్రీలాన్సర్లు, విద్యార్థులు, స్టార్టప్ బృందాలకు ప్రకృతి ఒడిలోనే ప్రశాంతంగా పనిచేసుకునే సౌకర్యం కల్పించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మసీద్‌బండలో ఉన్న మాధవ్ హిల్స్ పార్కును 'పర్క్ ఫ్రమ్ పార్క్' కాన్సెప్ట్‌తో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.సీఎంసీ కమిషనర్ జి. సృజన ఐఏఎస్ ఆదేశాల మేరకు పార్కులో చేపడుతున్న అభివృద్ధి పనులను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత అభివృద్ధి పనులు, కల్పించనున్న మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రకృతి వాతావరణంలోనే ఉద్యోగ, విద్యా సంబంధిత కార్యకలాపాలు నిర్వహించుకునేలా పార్కులో ఆధునిక, పర్యావరణహిత పని ప్రదేశాలను ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన సదుపాయాలతో పాటు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ వర్క్‌స్పేస్‌లను తీర్చిదిద్దనున్నారు.అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సందర్శకులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని జోనల్ కమిషనర్ అధికారులకు సూచించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం అందుబాటులోకి వస్తే నగర జీవనశైలిలో పార్కులు కేవలం విశ్రాంతి ప్రదేశాలుగానే కాకుండా పని చేసుకునే ఆహ్లాదకరమైన వేదికలుగానూ మారనున్నాయి.


రైతు రాజుగా మారినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యం : కొనగల రమేష్





జనగామ జిల్లా: దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలం ధర్మపురం, మన్పడ్, గ్రామాలలో జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక సభ్యులు కొనగల రమేష్ బుధవారం పర్యటించారు.
ఆయా గ్రామాల ప్రజలు, పాలకవర్గం వారికి డబ్బు చప్పలతో ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు.గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు అరుగాల ం పండించిన పంటను అమ్మగా వచ్చిన డబ్బులను మధ్య దళారులు గంటలోనే సంపాదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తము పండించిన పంటలను క్వింటాల్ కొద్ది అమ్మకం చేసి, కిలోలు కొద్దిగా కొనుగోలు చేయడం బాధాకరమన్నారు.రైతులు ఉత్పత్తి దారులుగా మారినప్పుడే రైతు బాగుపడతాడు అని తెలిపారు.గ్రామంలోని జీవనోపాదులు ఉపాధి అవకాశాలపై మహిళలు, రైతులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో, ఆయా గ్రామాల సర్పంచులు దౌపాటి అశ్విని – రవి, పారిపెల్లి బాలమ్మ– శ్రీనివాస్, సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, కన్నారపు పరుశరాములు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ అంగిరేకుల శ్రీకాంత్, జనగామ జిల్లా కన్వీనర్ గాదేపాక శ్రీనివాస్, కో– కన్వీనర్లు తోడేటి ఆంజనేయులు, ఎండి రబియా, దేవరుప్పుల మండల జే ఎం ఐ సభ్యులు బోనగిరి యాకస్వామి, పి సరూప, మహిళలు, రైతులు, యువకులు,
పెద్ద ఎత్తున,
పాల్గొన్నారు...

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యల పై క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన మాజీ టీపీసీసీ కార్యదర్శి సయ్యద్ రజాలి



కాజీపేట్ నవంబర్ 18 నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు విలేకరులతో ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం రాదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ నష్టపోతుందని వారు చేసిన ఈ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీలో రెండుసార్లు మంత్రిగా పనిచేసిన ఇంత సీనియర్ నాయ కుడు సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీరు మీ ఆలోచన మీరు చేసిన వ్యాఖ్యలను బేశ రత్గా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తు న్నాం కాంగ్రెస్ పార్టీలో ఉండుకుంటూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇలాగే కానసాగితే నేను పోటీ చేయను అని మీరు వ్యాఖ్యా నిస్తు న్నారు . మీకు పోటీ చేయడం ఇష్టం లేకుంటే ఇంట్లో కూర్చోండి పార్టీని మాత్రం విమర్శి ంచకండి ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మంత్రి పదవి అనుభవిస్తూ ఏకంగా ముఖ్య మంత్రిని విమర్శిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఈ విషయంపై లోతుగా ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ఇట్లు మాజీ టి పి సి సి కార్యదర్శి రజాలి విజయ డిమాండ్ చేస్తున్నాం

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237


ఎసిడిటీ, అజీర్తి సమస్యలు తరచూ వస్తున్నాయా..? అయితే అందుకు కారణాలు ఇవే..!



ఎసిడిటీ, అజీర్తి సమస్యలు చాలామందిని వేధిస్తుంటాయి. ఛాతీలో మంట, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి, వికారం, భోజనం చేసిన తర్వాత కడుపు నిండుగా అనిపించడం వంటి లక్షణాలను చాలామంది సాధారణ జీర్ణ సమస్యలుగా భావిస్తారు. వెంటనే ఉపశమనం కోసం ఇంటి చిట్కాలు లేదా వైద్యుల ప్రిస్క్రిప్షన్ అవసరం లేని మందులను ఉపయో గిస్తుంటారు. అయితే అప్పుడప్పుడు వచ్చే ఎసిడిటీ, అజీర్తి సమస్యలు ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పుల వల్ల వస్తాయి. కానీ తరచూ ఇలాంటి సమస్యలు ఎదురవుతుంటే వాటి వెనుక ఇతర అనారోగ్య సమస్యలు ఉండే అవకాశం ఉంది. గ్యాస్ట్రో ఈసోఫేజియల్ రిఫ్లక్స్ వ్యాధి (జీఈఆర్‌డీ), గ్యాస్ట్రైటిస్, కడుపులో పుండ్లు, కొన్ని సందర్భాల్లో జీర్ణవ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్లు కూడా ఇందుకు కా ణం అయ్యే అవకాశం ఉంది. అలాగే కొన్నిసార్లు గుండెపోటు లక్షణాలు కూడా అజీర్తి లేదా ఎసిడిటీ సమస్యల మాదిరిగా కనిపిస్తాయి.

అతిగా తినడం, సమయానికి భోజనం చేయకపోవడం, మసాలా లేదా అధిక కొవ్వు పదార్థాలు తీసుకోవడం, టీ, కాఫీలు ఎక్కువగా తాగడం, ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు ఎసిడిటీ, అజీర్తికి కారణమవుతాయి. ఒత్తిడి, నిద్రలేమి కూడా జీర్ణ సమస్యలను తీవ్రతరం చేస్తాయి. అయితే వారానికి రెండు, మూడు సార్లకంటే ఎక్కువగా ఎసిడిటీ రావడం, వారం రోజులకుపైగా సమస్య కొనసాగడం, ఆహారపు అలవాట్లు మార్చుకున్నా ఉపశమనం కలగకపోవడం, సాధారణ మందులు వాడినా ఫలితం లేకపోవడం వైద్యులను సంప్రదించాలి.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం బండి రమేష్



నమస్తే హైదరాబాద్, నవంబర్ 18(కూకట్ పల్లి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో 4,092 కొత్త పెన్షన్లు మంజూరు చేయడం హర్షణీయం ఇది ప్రజా ప్రభుత్వమని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి, మూసాపేట, బోయిన్‌పల్లి సర్కిళ్ల పరిధిలో ప్రభుత్వం కొత్తగా 4,092 పెన్షన్లను మంజూరు చేసింది. ఈ పెన్షన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా లభించనుంది. బుధవారం మూసాపేటలోని ఆంజనేయ నగర్ కమ్యూనిటీ హాల్‌లో లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి , మరియు మాధవరం కృష్ణారావు , మరియు బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణకు విదేశీ పెట్టుబడులను భారీ ఎత్తున ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో సున్నం చెరువు, నల్ల చెరువుల అభివృద్ధి, విస్తరణ, సుందరీకరణ పనులను కోట్లాది రూపాయలతో చేపడుతున్నామని పేర్కొన్నారు. గత మూడేళ్లలో నియోజకవర్గ పరిధిలో సుమారు 20,000 మందికి కొత్త రేషన్ కార్డులు అందించడం జరిగిందన్నారు. రూ.180 కోట్లతో మూసాపేట వద్ద బ్రిడ్జి నిర్మాణంతో పాటు, జేఎన్‌టీయూ వద్ద స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ ప్లెక్స్ ప్రింటింగ్ రేడియం షాపును ప్రారంభించిన



: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండల కేంద్ర లోని కొత్తవాడకు చెందిన తోటకూరి రమేష్, సంతోష్ సోదరులు దేవరుప్పుల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ ప్లెక్సీ ప్రింటింగ్ రేడియం షాపును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని షాపును ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షాప్ నిర్వాహకులు తోటకూరి రమేష్, సంతోష్ వారి తల్లిదండ్రులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు శాలువాతో సన్మానించినారు. బీఆం ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, వారితో పాటు.మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ నర్ర కోమలత సోమశేఖర్, జీసిసి మాజీ చైర్మన్ అభియాన్ గాంధీ నాయక్, సుందర్ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్,గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, మండల నాయకులు,యువజన నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పేదలకు సంక్షేమ పథకాలతో అండగా సీఎం రేవంత్ రెడ్డి
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్): ప్రజా పాలనలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. బుధవారం వర్గల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, ఎంపీడీవో సురేష్‌తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. గజ్వేల్ నియోజకవర్గంలో వివిధ రకాల పెన్షన్ల కోసం 3,266 మంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రెండు లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 5,500 ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం, ఫిదా పథకాలకు నిధుల మంజూరుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనతో జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జయభారతి, వెంకటేష్, భీంరెడ్డి, కనకరాజు, బిక్షపతిరెడ్డి, విజయలక్ష్మి, చెన్నయ్య, రాజు, సురేందర్ రెడ్డి, లింగ రవి, రవికుమార్, గణేష్, గొర్రె మియా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్





జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జనగామ జిల్లా స్థాయిలో నిర్వహించిన ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత అంశంపై క్విజ్,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. క్విజ్ లో ప్రథమ విజేతగా నిలిచిన కళాశాల విద్యార్థిని డి.వైష్ణవిని, మరియు వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు చరణ్, సాత్విక, శ్రీవాణి లను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కల్లూరు జితేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి పౌరులుగా తయారై సమాజ సేవలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగా అరుణాకర్, అధ్యాపకులు కొలిపాక భాస్కర్, రాధిక, చైతన్య, హరిత కుమారి, అనురాధ నరేష్, సెలదులు, రవీందర్ మహేష్,ఉదయ్,శ్రీకాంత్, భవాని,వెంకటేశ్వర్లు, రాపోలు శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా అష్టాదశ మహా పడిపూజ కార్యక్రమం





నమస్తే హైదరాబాద్, నవంబర్ 18(కూకట్ పల్లి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వివేకా నంద నగర్ కాలనీలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అష్టాదశ మహా పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనయుడు మాధవరం సందీప్ రావు ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ఈ మహా పడిపూజ కార్యక్ర మానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి భజనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగి ది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు కుటుంబ సభ్యులు, ఎమ్మె ల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ కుమార్ , మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదములు వితరణ కార్యక్రమం నిర్వహించారు.

సీఎం సిద్దిపేట సభను విజయవంతం చేయండి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి
- టీఎస్ఎస్ఓ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 18 (నమస్తే హైదరాబాద్): ఈనెల 19న సిద్దిపేటలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్, (టీఎస్ఎస్ఓ) సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చెట్కూరి దుర్గాప్రసాద్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని దుర్గాప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు.

మధుమేహం ఉన్నవారికి 21 రకాల క్యాన్సర్ల ముప్పు.. అధ్యయనంలో వెల్లడి..



ఇటీవలే ప్రచురితమైన ఒక సమీక్ష ప్రకారం.. మధుమేహం ఉన్నవారిలో సాధారణంగా కనిపించే 24 రకాల క్యాన్సర్లలో 21 రకాల ముప్పు ఎక్కువగా ఉందని వెల్లడైంది. దాదాపు 50 లక్షల మందిపై నిర్వహించిన విశ్లేషణలో ఈ సంబంధాన్ని గుర్తించారు. ముఖ్యంగా కాలేయం, క్లోమగ్రంథి క్యాన్సర్లతోపాటు పెద్దపేగు, రొమ్ము, గర్భాశయ లోపలి పొర, మూత్రాశయం, మూత్రపిండాలు, థైరాయిడ్, జీర్ణాశయం, అండాశయ క్యాన్సర్ల ముప్పు కూడా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. అయితే మధుమేహమే నేరుగా ఈ క్యాన్సర్లకు కారణమని ఈ అధ్యయనం నిర్ధారించలేదు. రెండు వ్యాధులకు ఉమ్మడిగా ఉండే ప్రమాద కారకాలు కూడా ఇందుకు కారణమై ఉంటాయి. భారత్‌లో సుమారు 10.1 కోట్ల మంది మధుమేహంతో, మరో 13.6 కోట్ల మంది మధుమేహానికి ముందు దశలో ఉన్న నేపథ్యంలో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.మధుమేహం క్యాన్సర్ ముప్పును పెంచడానికి పలు జీవసంబంధ కారణాలు ఉన్నాయని సమీక్ష వివరించింది. టైప్-2 మధుమేహంలో శరీరం ఇన్సులిన్‌కు సరిగా స్పందించకపోవడంతో రక్తంలో ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి కణాల పెరుగుదల, విభజనను ప్రేరేపించే మార్గాలను ప్రభావితం చేసి కణితుల అభివృద్ధికి తోడ్పడతాయి. దీర్ఘకాలంగా రక్తంలో చక్కెర అధికంగా ఉండడం వల్ల కణాలపై ఒత్తిడి పెరిగి డీఎన్ఏ దెబ్బతినే అవకాశం ఉంటుంది. మధుమేహం, ముఖ్యంగా ఊబకాయంతో కలిసినప్పుడు, శరీరంలో దీర్ఘకాలిక వాపు కూడా ఏర్పడుతుంది. జన్యువులు పనిచేసే తీరులో మార్పులు రావడం కూడా క్యాన్సర్ అభివృద్ధికి అనుకూల పరిస్థితులను కల్పిస్తుందని పరిశోధకులు పేర్కొన్నారు.నోటి క్యాన్సర్ ఉంటే మధుమేహం..దక్షిణ భారతదేశంలో నిర్వహించిన కొన్ని పరిశోధనల్లో నోటి క్యాన్సర్ ఉన్నవారిలో మధుమేహం ఎక్కువగా కనిపించినట్లు సమీక్ష తెలిపింది. ఇన్సులిన్, ఐజీఎఫ్-1 సంబంధిత మార్పులు నోటి క్యాన్సర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధకులు భావిస్తున్నారు. మరోవైపు క్యాన్సర్, దానికి ఇచ్చే చికిత్సలు కూడా రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తాయి. క్లోమగ్రంథి క్యాన్సర్, శస్త్రచికిత్సలు, రేడియేషన్, స్టెరాయిడ్లు, కొన్ని లక్ష్యిత చికిత్సలు, ఇమ్యూనోథెరపీ, ప్రోస్టేట్ క్యాన్సర్‌కు ఇచ్చే హార్మోన్ చికిత్సలు మధుమేహానికి దారితీస్తాయి. క్యాన్సర్ చికిత్స పొందుతున్నవారిలో, చికిత్స పూర్తయినవారిలో కూడా రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం అవసరం.

తరచూ పరీక్షలు అవసరం..మధుమేహం ఉన్నవారు వయస్సు, వ్యక్తిగత ప్రమాద స్థాయికి తగిన క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. కారణం తెలియకుండా బరువు తగ్గడం, రక్తహీనత, కామెర్లు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచుకోవచ్చు. మెట్‌ఫార్మిన్ క్యాన్సర్‌కు సంబంధించిన కొన్ని జీవసంబంధ మార్గాలపై చూపే ప్రభావాలపై పరిశోధనలు జరుగుతున్నప్పటికీ, క్యాన్సర్ నివారణకు ఈ మందు ఉపయోగపడుతుందని ఇప్పటివరకు నిర్ధారణ కాలేదు. మధుమేహం, క్యాన్సర్ మధ్య సంబంధం సంక్లిష్టమైనది. కాబట్టి రక్తంలో చక్కెర నియంత్రణతోపాటు తగిన క్యాన్సర్ పరీక్షలు, చికిత్స సమయంలో ఆరోగ్య పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

విద్యార్థుల కోసం తెలంగాణ దర్శిని - చారిత్రక, పర్యాటక ప్రదేశాల సందర్శనకు అవకాశం



హైదరాబాద్ :తెలంగాణలోని విద్యార్థులకు పుస్త కాల్లోని పాఠాలతోపాటు క్షేత్రస్థాయి పరిజ్ఞానాన్ని అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. సమగ్ర విద్యా పథకంలో భాగంగా పీఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల్లో చారిత్రక, పర్యాటక, సాంస్కృతిక ప్రదేశాల గురించి అవగాహన కల్పించడానికి 'తెలంగాణ దర్శిని' అనే కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. దీనికోసం రూ.26.30 కోట్లు ఖర్చు చేయడానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విద్యా, పర్యాటక, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, అటవీ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 2,92,286 మంది విద్యార్థులకు పర్యాటనల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.ఒక్కో విద్యార్థికి రూ.900తెలంగాణ దర్శినిలో భాగంగా ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.900 ఖర్చు చేయనున్నారు. ఇందులో విద్యాశాఖ ద్వారా సర్వశిక్షా అభియాన్ కింద వచ్చే నిధుల నుంచి రూ.500 కేటాయిస్తారు. మిగిలిన రూ.400 పర్యాటక శాఖ నిధుల నుండి అందించనున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం వ్యయం రూ.26.30 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నిధులను పర్యాటక అభివృద్ధి సంస్థ నియంత్రణలో ఉంచి ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలే పరిపాలనపరమైన ఆమోదం తెలిపింది. పర్యటన ప్రణాళికను ఖరారు చేసే బాధ్యతను పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీకి అప్పగించారు. ఈ కార్యక్రమం 2వ తరగతి నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థుల వరకు పర్యాటక, విద్యా, సాంస్కృతిక అనుభవాలను అందించేలా రూపొందించనున్నారు. చారిత్రక, పర్యాటక ప్రదేశాలెన్నోరాష్ట్రంలో గోల్కొండ కోట, చార్మినార్, వరంగల్ కోట, రామప్ప ఆలయం, వెయ్యి స్తంభాల ఆలయం, భువనగిరి కోట వంటి చారిత్రక ప్రదేశాలతో పాటు చౌమొహల్ల ప్యాలెస్, బుద్ధవనం, కోలనుపాక జైన మందిరం వంటి చారిత్రక వారసత్వ ప్రదేశాలు ఉన్నాయి. అలాగే శిల్పారామం, పోచంపల్లి, చేర్యాల, నిర్మల్ వంటి కళలు, సాంస్కృతిక ప్రదేశాలు చూడొచ్చు. అనంతగిరి కొండలు, లక్నవరం సరస్సు, కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లు, పాకాల సరస్సు, మేడారం, నాగార్జునసాగర్ మొదలైన అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సంబంధిత చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వ కట్టడాలు, పర్యాటక గమ్యస్థానాలను నేరుగా సందర్శించే అవకాశం లభిస్తుంది. 'తెలంగాణ దర్శిని'తో విద్యార్థులు ఆసక్తికరమైన, అర్థవంతమైన అభ్యాస అనుభవాన్ని పొందుతారని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ



మహబూబ్‌నగర్ : విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు (జారీ చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మండలం నస్రుల్లాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి)తో పాటు ఆరుగురు ఉపాధ్యాయులు(ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయుడు, ఆరుగురు ఉపాధ్యాయులకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, సమయపాలన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

టాస్క్‌ఫోర్స్ సోదాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు.. డీజీపీ, హోంశాఖకు నోటీసులు



హైదరాబాద్ :హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చట్టబద్ధమైన నిబంధనలు పాటించకుండా సోదా లు, తనిఖీలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు స్పందించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి... రాష్ట్ర హోంశాఖ, డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, టాస్క్‌ఫోర్స్ డీసీపీలకు నోటీసులు జారీ చేశారు. ఈ ఆరోపణలపై పూర్తి వివరణ ఇవ్వాలని ఆదేశించారు.బోరబండ ప్రాంతానికి చెందిన బి. బాలరాజ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పోలీసు యూనిఫాం ధరించకుండా, సాధారణ పౌర దుస్తుల్లో వచ్చి తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే సోదాలు చేయడం, వస్తువులను స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు.పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందే ఏకపక్షంగా దర్యాప్తు చేపట్టడం బీఎన్ఎస్ఎస్ 2023 నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. సంబంధిత వ్యక్తులకు తమ వాదన వినిపించే అవకాశం ఇవ్వకుండా, పారదర్శకత లేకుండా వ్యవహరిస్తున్నారని వాదించారు. అలాగే సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం కేవలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు మాత్రమే ఉంటుందని... ఏసీపీ స్థాయి అధికారులు సెర్చ్ వారెంట్లు జారీ చేయడం చట్టబద్ధం కాదని స్పష్టం చేశారు.ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను డిసెంబరు నెలకు వాయిదా వేశారు. టాస్క్‌ఫోర్స్ పనితీరుపై హైకోర్టు నోటీసులు జారీ చేయడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

నిధులు ఇవ్వకుంటే కురుక్షేత్రమే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక!



హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల పంపకాలపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తి కొడంగల్, మధిర, హుజూర్‌నగర్‌లకే పెద్దపీట వేస్తున్నారని విమర్శ కొడంగల్‌కు రూ. 10 వేల కోట్లు కేటాయిం చారన్న మునుగోడు ఎమ్మెల్యే ఫ్లోరైడ్ పీడిత మునుగోడుకు రూ.500 కోట్లు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని ధ్వజంసీఎం వాడే భాష సరికాదంటూ మండిపాటుమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత పార్టీ సర్కారుపైనే తీవ్ర అసంతృప్తి స్వరం వినిపిస్తూ కాంగ్రెస్‌లో మరోసారి ప్రకంపనలకు తెరలేపారు. నియోజకవర్గాల అభివృద్ధి, నిధుల మంజూరులో ముఖ్యమంత్రి, మంత్రులు తీవ్రమైన పక్షపాతం చూపుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమస్యలను పరిష్కరించి రావలసిన వాటా నిధులు కేటాయించకపోతే రాబోయే రోజుల్లో సర్కారుతో 'కురుక్షేత్రం' తప్పదని తేల్చిచెప్పారు. మునుగోడులో బుధవారం జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, పాలన తీరుపై ఘాటు విమర్శలు గుప్పించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కేవలం సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాలకే నిధులు కుమ్మరించారని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలోనూ అదే తరహా సంస్కృతి కొనసాగుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కొడంగల్‌పై, ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్‌పై, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరపై మాత్రమే ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. కొడంగల్ అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు తీసుకెళు న్న ప్రభుత్వం.. ఫ్లోరైడ్ బారినపడి ఏళ్ల తరబడి అల్లాడుతున్న మునుగోడు ప్రజల కోసం చెరువులు, కుంటలను బాగుచేసేందుకు రూ.500 కోట్లు కూడా ఇవ్వకపో వడం దారుణమన్నారు.డిండి ఎత్తిపోతల పథకం పనులు మూడేళ్లుగా పడకేయడంతో నల్గొండ ప్రజల ప్రయోజనాలను బలిపెడుతున్నారని రాజ్‌గోపాల్ పేర్కొన్నారు. చౌటుప్పల్ 100 పడకల ఆసుపత్రి హామీ ఇప్పటికీ అటకెక్కి ఉందని మండిపడ్డారు. పార్టీ అంతర్గత సమావేశాల్లో వినతిపత్రాలు సమర్పిస్తే బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. అదే ప్రజల ముందు ప్రశ్నిస్తే క్రమశిక్షణ చర్యల పేరిట నోరు నొక్కేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్‌కు కేటాయించే నిధులపై నిలదీస్తే 'పండబెట్టి తొక్కుతా' అంటూ మాట్లాడటం ఒక ముఖ్యమంత్రికి తగదని హితవు పలికారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని, ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత సర్కారుపై ఉందని తేల్చిచెప్పారు.

సెట్‌బ్యాక్‌లు తగ్గనున్నాయ్ సెల్లార్లు పెరగనున్నాయ్! భవన నిర్మాణ నిబంధనల్లో సంస్కరణకు సిద్ధమవుతున్న సర్కార్




హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ నిబంధనలను సంస్కరించడానికి సిద్ధమవుతోం ది. ప్రధానంగా చిన్న స్థలాల్లో చేపట్టే నిర్మా ణాలకు సంబంధించిన అనుమ తులు పొందే ప్రక్రియను మరింత సులభతరం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా సంస్కరణల రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో 2012లో భవన నిర్మాణ నిబంధనలపై మున్సిపల్ శాఖ జారీ చేసిన ఉత్తర్వులే నేటికీ అమలవుతున్నాయి. అప్పటి నుంచి మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ వచ్చారు. ఇలా 2012 నుంచి ఇప్పటివరకు మొత్తం 62 సార్లు సవరణలు జరిగాయి. 2016 లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా భవన నిర్మాణదా రులకు ఊరట కలిగించేలా పలు కీలక మార్పులు చేసింది. నిర్మాణ అనుమతులు జాప్యం కాకుం డా చూడటం, అనుమతుల కాలపరిమితిని పొడిగించడం వంటి సవరణలు తీసుకొచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికీ అమల్లో ఉన్న ఈ నిబంధనలన్నింటినీ సమీక్షించి, నియమావళికి సమగ్ర రూపం ఇవ్వాలని భావిస్తోంది. సెట్‌బ్యా క్‌లపై కీలక ప్రతిపాదననిర్మాణ నిబంధనల్లో ప్రభుత్వం తీసుకురావాలని యోచిస్తున్న సంస్కరణల్లో ముఖ్యమైన అంశం సెట్‌బ్యాక్‌ల ను తగ్గించడం. ప్రస్తుతం రహదారి వెడల్పు ను బట్టి సెట్‌బ్యాక్‌లకు నిర్దిష్ట నిబంధనలు ఉన్నాయి. ఉదాహరణకు 100 నుంచి 200 చదరపు మీటర్ల వైశాల్యంలో, 10 మీటర్ల ఎత్తుతో నిర్మించే భవనానికి ముందువైపు ఉన్న రోడ్డు 36 అడుగుల వెడల్పు ఉంటే 1.5 మీటర్ల సెట్‌బ్యాక్ ఉండాలి. అదే రహదారి 54 నుంచి 72 అడుగులుంటే 3 మీటర్ల సెట్‌బ్యాక్‌లు వదలాలని ప్రస్తుత నిబంధనలు న్నాయి. ఇప్పుడు వీటన్నింటినీ తరగతుల వారీగా 20 శాతం వరకు తగ్గించాలని అధికార ులు యోచిస్తున్నా రు. దీంతో ఇంటి వైశాల్యం పెరుగుతుంది. ఫలితంగా బిల్డరుకు లాభదాయ కంగా, సొంతంగా ఇళ్లు నిర్మించుకునే వారికి మరింత వెసులుబాటుగా మారుతుందని అంచనా.ప్రతిపాదిత మార్పులు ఇవేప్రస్తుతం 75 గజాల వరకు విస్తీర్ణం ఉన్న స్థలాల్లో భవన నిర్మాణం చేపట్టేందుకు ఎలాంటి అనుమతులు అవసరం లేదు. ఈ పరిమితిని 100 గజాలకు పెంచాలని భావిస్తున్నారు. ఇప్పుడు కనీసం 900 గజాల్లో నిర్మించే భవనాలకు మాత్రమే సెల్లార్ నిర్మాణానికి అనుమతి లభిస్తోంది. దీన్ని 600 గజాలకు కుదించాలని యోచిస్తున్నారు. దీని ద్వారా పార్కింగ్ సమస్యలు తగ్గనున్నాయి. నిబంధనలు కూడా సవరించాలని చూస్తున్నారు. ప్రస్తుత నిబంధనల వల్ల నిర్మాణం పూర్తయిన భవనాలను సైతం పూర్తిస్థాయిలో అమ్ముకోలేకపో తున్నామంటూ బిల్డర్లు వాపోతు న్నారు. అందుకే పరిమిత వైశాల్యంలో నిర్మించే భవనాలకు మార్టిగేజ్? అవసరం లేకుండా చూడాలని అధికారులు ప్రతిపాదిస్తున్నారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కారుకు ప్రమాదం: స్వల్ప గాయాలతో బయటపడ్డ నేత



హైదరాబాద్: ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఆయన, ఆయన భార్య స్వల్ప గాయాలతో సురక్షితం గా బయటపడ్డారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు బైపాస్ వద్ద బుధవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బల్మూరి వెంకట్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కొత్తూరు బైపాస్‌లోని దర్గా చౌరస్తా సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు, ముందు వెళ్తున్న కోళ్ల లోడు డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది.ప్రమాద సమయంలో కారులో వెంకట్‌తో పాటు ఆయన భార్య, సోదరుడు చాణక్య, డ్రైవర్ శ్రీకాంత్ ఉన్నారు. ఈ ఘటనలో వెంకట్ దంపతులకు స్వల్ప గాయాలు కాగా, ఆయన సోదరుడు, డ్రైవర్‌కు కూడా గాయాలయ్యాయి. పెను ప్రమాదం నుంచి అందరూ సురక్షితంగా బయటపడటంతో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

'ఫ్యూచర్' పనులు చకచకా..



రంగారెడ్డి అర్బన్: ప్రభుత్వం హైదరాబాద్ దక్షిణ భాగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గ్లోబల్ సిటీ నిర్మించేందుకు మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ (ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్) మాదిరిగానే ఫోర్త్ సిటీని నిర్మించనుంది. ప్రపంచంలోని ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆకర్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0ను డిసెంబరులో ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ పరిధిలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ప్రధానంగా రోడ్ నెట్ వర్క్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యూచర్ సిటీ మీదుగా ప్రభుత్వం అధునిక ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తోంది.

ఎల్‌నినో ఎఫెక్ట్ వేసవిలో 21 వేల మెగావాట్లు దాటే అవకాశం



హైదరాబాద్ :రాష్ట్రంపై ఎల్‌నినో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ప్రస్తుత రబీ పంటకాలంతో పాటు వచ్చే వేసవి సీజన్‌లో విద్యుత్ డిమాండ్ భారీ గా పెరగవచ్చని డిస్కం(విద్యుత్ పంపిణీ సం స్థలు) అంచనా వేస్తున్నాయి. గతనెల 16న 20,018 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ రికార్డైంది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏటా మార్చి నెలలో రోజువారీ అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోద వుతుంటుంది. కానీ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాల్లేక పోవడంతో అక్టోబరు నెలలోనే అత్యధిక రికార్డు నమోదైంది. వచ్చే మార్చిలో ఇది 21 వేల మెగావాట్లు దాటవచ్చని విద్యుత్ పంపిణీ సంస్థల అంచనా. ఈ నేపథ్యంలో రోజువారీ అదనంగా పెరిగే విద్యుత్ డిమాండ్?కు అనుగుణంగా నిరంతర కరెంటు సరఫరాకు సన్నద్ధం కావాలని ప్రభుత్వం డిస్కంలకు తాజాగా ఆదేశాలను జారీచేసింది.వేసవిలో విద్యుత్? డిమాండ్ మరింత పెరిగే ఛాన్స్!విద్యుత్ కొరత కారణంగా రోజువారీగా 'భారత ఇంధన ఎక్స్ఛేంజీ (ఐఈఎక్స్)'లో వానాకాలంలోనే 4 వేల మిలియన్ యూనిట్ల (ఎంయూ)ను రూ.2 వేల కోట్లకుపైగా వెచ్చించి విద్యుత్ పంపిణీ సంస్థలు కొనుగోలు చేశాయి. వచ్చే వేసవిలో (ఫిబ్రవరి-మే) కనీసం 5 వేల మిలియన్ యూనిట్ల వరకైనా కొనుగోలు చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నాయి.ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ అమాంతం పెరగడంతో యూనిట్ సగటు ధర ఐఈఎక్స్‌లో(ఇంధన ఎక్స్ఛేంజీల్లో) రూ.7.30కి చేరింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి 6 నెలల్లో ఐఈఎక్స్ ద్వారా మొత్తం 77,200 మిలియన్ యూనిట్ల విద్యుత్ క్రయవిక్ర యాలు జరిగాయి. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 14.2 శాతం పెరుగుదల రికార్డైంది. ఈ ఏడాది ఒక్క సెప్టెంబరులోనే 12,220 మిలియన్ యూనిట్ల విద్యుత్ క్రయవిక్రయాలు జరగడం మార్కెట్‌లో పెరిగిన డిమాండ్‌ను సూచిస్తోందని ఎక్స్ఛేంజీ తాజా నివేదికలో పేర్కొంది. సెప్టెంబరు 26వ తేదీన ఒక్కరోజే 315 ఎంయూ విద్యుత్ ట్రేడింగ్ జరగడం దేశ చరిత్రలోనే అత్యధిక రోజువారీ కరెంటు కొనుగోలు రికార్డుగా ఇంధన ఎక్స్ఛేంజీ పేర్కొంది.ముందస్తు ప్రణాళికతోఎక్స్ఛేంజీ మార్కెట్‌లో విద్యుత్ ధరలు ఎల్లప్పుడూ ఒకేవిధంగా ఉండవు. విద్యుత్ డిమాండ్?, అందుబాటులో ఉన్న సరఫరా, వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి సంస్థల లభ్యత తదితర అంశాల ఆధారం ఎ రోజూ ఏయే సమయంలో కొనాలనే ప్రణాళికను ముందే పక్కాగా రూపొందించకపోతే భారీగా ఆర్థికభారం పెరుగుతుందని సీనియర్ విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు. సీజన్‌లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే సూచనలున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి

ఇన్సూరెన్స్ తప్పనిసరి.. వాహనదారులకు మంత్రి మండిపల్లి కీలక సూచనలు



అమరావతి, నవంబర్ 18: ఇన్సూరెన్స్ లేని వాహనాలపై కేంద్రం జరిమానాల విధింపు నిర్ణయంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందించారు. టోల్ ప్లాజాల వద్ద ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించే విధానంపై వాహనదారులకు మంత్రి కీలక సూచనలు చేశారు. సురక్షిత ప్రయాణం, ప్రమాద బాధితుల ఆర్థిక భరోసా కల్పించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో తీసుకొస్తున్న నూతన విధానానికి అనుగుణంగా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి వాహనానికి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ గడువు ముగిసేలోపే రెన్యువల్ చేసుకోవాలని మంత్రి అన్నారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడిపి జరిమానాలు, చట్టపరమైన ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని తెలిపారు. రవాణా శాఖ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. రాష్ట్రంలోని వాహనదారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ముక్కు మూసుకుని బడికి – బాలికల అవస్థలపై చలించిన మంత్రి లోకేశ్

అమరావతి:బడికి వెళ్లాలంటేనే ఆ విద్యార్థినులు భయపడుతున్నారు. ఒకవైపు దుర్వాసన, మరోవైపు ఆకతాయిల వేధింపులతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ దుస్థితిపై ప్రసారమైన కథనంపై రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. బాలికల ఇబ్బందులు చూసి చలించిపోయిన ఆయన, సమస్య పరిష్కారానికి వెంటనే అధికారులను పరుగులు పెట్టించారు. తిరుపతి జిల్లా రైల్వే కోడూరులోని బాలికల ఉన్నత పాఠశాల పరిసరాలు అధ్వానంగా మారాయి. ఈ పాఠశాలలో వందల మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. అయితే బడి ప్రధాన గేటు పక్కనే భారీగా చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ఆ ప్రాంతమంతా ఓ దంపింగ్ యార్డును తలపిస్తోంది. దీంతో విద్యార్థినులు ముక్కు మూసుకుని బడికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. తరగతి గదిలో



పాఠాలు వింటున్నా దుర్వాసన తప్పడం లేదు. కనీసం మధ్యాహ్న భోజనం చేసే సమయం లోనూ ఈ కంపుతో విద్యార్థినులు అవస్థలు పడుతున్నారు.ఆకతాయిల వేధింపులతో భయం : ఒకవైపు అపరిశుభ్రత వెంటాడుతుంటే, మరోవైపు ఆకతాయిల వేధింపులు బాలికలకు శాపంగా మారాయి. పాఠశాల ముందు ఆకతాయిలు గుమిగూడి విద్యార్థినులను నిత్యం వేధిస్తున్నారు. దీంతో తమ భద్రతపై బాలికలు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఏళ్ల తరబడి ఈ రెండు సమస్యలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఈ సమస్యలపై విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా కనీస పరిష్కారం లభించలేదు.'ముక్కు మూసుకుని క్లాసులు వింటున్నాం. చెత్త తొలగించండి' అంటూ విద్యార్థినులు పడుతున్న అవస్థలపై ఈటీవీలో వార్తా కథనం, ఇన్‌స్టాగ్రామ్‌లో షార్ట్ వీడియో ప్రసారమైంది. ఈ వీడియోను చూసిన మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రీపోస్ట్ చేశారు. చిన్న చెల్లెళ్లు పడుతున్న ఇబ్బందులు చూసి చాలా బాధపడ్డానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు కేవలం తరగతి గదుల్లోనే కాకుండా, పాఠశాలకు వెళ్లే దారిలో కూడా పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం ఉండాలని ఆయన స్పష్టం చేశారు.కలెక్టర్‌కు కీలక ఆదేశాలు : ఈ సమస్యపై దృష్టి సారించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఇలాంటి సమస్య మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. కేవలం చెత్త ఎత్తేయడమే కాకుండా, స్థానిక ప్రజలలో పౌర స్పృహ పెంపొందించడానికి వారితో కలిసి యంత్రాంగం పనిచేయాలని సూచించారు. మంత్రి ఆదేశాలతో స్థానిక అధికారులు అప్రమత్తమై చర్యలు చేపట్టారు.

పల్లెపాలెం తీరంలో భారీ అగ్నిప్రమాదం మత్స్యకారుల వలలు దగ్ధం రూ.2 కోట్లకు పైగా నష్టం

అమరావతి:ప్రకాశం జిల్లాలో అర్ధరాత్రి వేళ ఎగిసిపడిన మంటలు మత్స్యకారుల పొట్టకొట్టాయి. కొత్తపట్నం మండలం పల్లెపాలెం సముద్ర తీరంలో మంగళవారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మత్స్యకారులకు చెందిన చేపల వలలకు అకస్మాత్తుగా మంటలు అంటుకుని, పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. వలలన్నీ ఒకే చోట గుట్టలుగా పోసి ఉండటంతో మంటలు చాలా వేగంగా వ్యాపించాయి.మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో కాలిపోయిన వలల విలువ దాదాపు రూ.2 కోట్లకు పైగానే ఉంటుందని మత్స్యకారులు కన్నీరుమున్నీరవుతున్నారు.'



'పల్లెపాలెం తీరంలో వలలు కాలిపోవడం బాధాకరం. మత్స్యకారులకు సుమారు రూ.2 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. జీవనాధారం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటాం. విచారణ జరిపి ప్రమాదానికి గల కారణాలను వెలికితీస్తాం."– దామచర్ల జనార్దన్, ఒంగోలు ఎమ్మెల్యే ఎమ్మెల్యే, ఎస్పీ పరిశీలన : అగ్నిప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలిపోయిన వలలను, ప్రమాద స్థలాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలించారు. వలలకు మంటలు అంటుకున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై స్థానికులను ఆరా తీశారు."అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించాం. మంటలు ఎలా వ్యాపించాయనే దానిపై దర్యాప్తు చేస్తున్నాం. మత్స్యకారులు వ్యక్తం చేస్తున్న అనుమానాల కోణంలోనూ విచారణ సాగుతోంది. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి త్వరలోనే వాస్తవాలు నిర్ధారిస్తాం."–హర్షవర్ధన్ రాజు, ప్రకాశం జిల్లా ఎస్పీ అయితే, ఈ ప్రమాదంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వలలకు దానంతట అవే మంటలు ఎలా అంటుకున్నాయనే దానిపై మత్స్యకారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఉద్దేశపూర్వకంగానే నిప్పు పెట్టి ఉంటారని ఆరోపిస్తున్నారు. మేరకు ఘటనాస్థలిలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలికితీస్తామని ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు.

పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచే అభ్యర్థులనే గెలిపించాలి: ప్రజలకు కూటమి నేతలు పిలుపు



అమరావతి, నవంబర్18: ఇప్పటి వరకూ జరిగిన స్థానిక ఎన్నికల్లో కూటమి పట్ల చూపిన స్ఫూర్తినే పంచాయతీ ఎన్నికల్లోనూ చూపించాలని ప్రజలకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో కూటమిలోని పార్టీల అగ్రనేతలు నాదెండ్ల మనోహర్, పీవీఎన్ మాధవ్‌తో కలిసి పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచే అభ్యర్థులనే గెలిపించాలని వారిని వీరు కోరారు.పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో ఘన విజయం ద్వారా ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌ను పరుగులెత్తిస్తామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో గొడ్డలి పార్టీ దుర్మార్గాలన్నింటినీ అడ్డుకున్నామని స్పష్టం చేశారు. పులివెందులలో తొలిసారి ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేశారని టీడీపీ ఏపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు వివరించారు.మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సాధించిన విజయం స్ఫూర్తి పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగాలని జనసేన పార్టీ నేత, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకాంక్షించారు. కూటమి ఐక్యత కొనసాగేలా జనసేన శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేస్తున్నాయని వివరించారు. సమాజానికి మేలు చేయాలని వచ్చే యువతకు కూటమి పార్టీలు స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలంతా మనస్ఫూర్తిగా కూటమిని పంచాయతీ, రెండో దశ మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆశీర్వదించి గెలిపించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు.

ఏపీ సెమీకండక్టర్ పాలసీకి ఆమోదం.. ఫ్యాబ్‌లకు 80 శాతం పెట్టుబడి రాయితీ

అమరావతి, నవంబర్ 18: సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం నూతన పాలసీకి ఆమోదం తెలిపింది. సిలికాన్ ఫ్యాబ్‌లకు 80 శాతం వరకు పెట్టుబడి రాయితీ (క్యాపిటల్ సపోర్ట్) కల్పించనున్నట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీకి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వనుందని తెలిపారు. ఈ మేరకు సెమీకండక్టర్ అండ్ డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0లో సవరణలు చేస్తూ ప్రభుత్వం జీవో నం.87ను జారీ చేసింది. తిరుపతిలో 5,000 ఎకరాల్లో భారీ 'ఏపీ సెమీకండక్టర్ పార్క్' ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించనున్నారు. భారత్‌కు అవసరమైన చిప్‌లను ఆంధ్రప్రదేశ్‌లోనే తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.కేంద్రం ప్రకటించిన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0'కు అనుగుణంగా ఏపీ పాలసీని రూపొందించారు. దీని ప్రకారం సిలికాన్ ఫ్యాబ్‌లకు కేంద్రం 40 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం చొప్పున మొత్తం 80 శాతం క్యాపిటల్ సపోర్ట్ అందించనున్నాయి. కాంపౌండ్ సెమీకండక్టర్, ఫోటోనిక్స్, డిస్‌ప్లే ఫ్యాబ్, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ యూనిట్లకు 70 శాతం వరకు, లెగసీ ప్యాకేజింగ్ యూనిట్లకు 50 శాతం వరకు పెట్టుబడి ప్రోత్సాహకాలు కల్పించనున్నారు. దేశంలోనే అత్యధికంగా 80 శాతం రాయితీ ఇస్తున్న రాష్ట్రంగా ఏపీ నిలవనుంది. ఒడిశా 65 శాతం, తమిళనాడు 65 శాతం, గుజరాత్ 56 శాతం వరకు రాయితీలను అందిస్తున్నాయి.

అక్వాన్ తుపాను.. 48 గంటలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశాలు

అమరావతి, నవంబర్ 18: బంగాళాఖాతంలో అక్వాన్ తీవ్ర తుపానుగా బలపడిన నేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. మందగమనంగా అక్వాన్ గంటకు 3 కి.మీ వేగంతో కదులుతోందని అధికారులు తెలిపారు. ఎల్లుండి (నవంబర్ 20) మధ్యాహ్నానికి తీరం దాటే అవకాశం ఉందని.. తీరం దాటే సమయంలో 100–120 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో 48 గంటలపాటు రాష్ట్ర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం 13 చీన=ఖీ, 11 ాణ=ఖీ, స్థానిక అగ్నిమాపక బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో రేపు, ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అనిత తెలిపారు. ఉత్తరాంధ్రపై తుపాను ప్రభావం ఎక్కువగా ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తీర ప్రాంత ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దన్నారు. వర్షాలు, ఈదురుగాలుల దృష్ట్యా



రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు హోంమంత్రి అనిత హెచ్చరించారు. తీసుకోవాలన్నారు. అధికారిక హెచ్చరికలను మాత్రమే నమ్మాలి, వదంతులు నమ్మవద్దని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అధికార యంత్రాంగం సూచించిన వెంటనే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు.అత్యవసర రిస్థితుల్లో సహాయం కోసం టోల్-ఫ్రీ నంబర్లు 112, 1070, 18004250101 లను సంప్రదించాలని హోంమంత్రి తెలిపారు. విద్యుత్ అంతరాయం, చెట్లు కూలడం, నీటి నిల్వ, ఇతర సమస్యలపై మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 కు తక్షణమే సమాచారం ఇవ్వాలన్నారు. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు 24/7 పని చేయాలని ఆదేశించారు. ప్రజలు ఏ అవసరం ఉన్నా స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన వైర్ల వద్దకు వెళ్లొద్దని

"కూటమిపై వైఎస్సార్సీపీ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా" – వల్లభనేని వంశీకి ఎమ్మెల్యే యార్లగడ్డ సవాల్

అమరావతి :ఓఆర్ఆర్ విజయవాడ సౌత్ఈస్ట్ , నార్త్ఈస్ట్ అలైన్‌మెంట్‌లను సవాలు చేస్తూ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు కనిగంటి ఆంజనేయ ప్రసాద్ వేసిన పిల్ పై హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కోర్టుకు చెప్పిన వివరాలను రాతపూర్వకంగా తమ ముందు ఉంచాలని ఎన్‌హెచ్ఏఐ తరఫు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. మరోవైపు ఈనెల 19న టెండర్లు తెరవబోతున్నారని, ఈ ప్రక్రియను నిలువరించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది చేసిన అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు విజయవాడ సౌత్ఈస్ట్, నార్త్ఈస్ట్ అలైన్‌మెంట్లను నిర్ణయించే విషయంలో ఎన్?హెచ్?ఏఐ అధికారులు పలు అంశాలను విస్మరించారంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులోవాదనలు ముగిశాయి. విచారణ సందర్భంగా కోర్టుకు చెప్పిన వివరాలను రాతపూర్వకంగా తమ ముందు ఉంచాలని ఎన్‌హెచ్ఏఐ తరఫు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. మరోవైపు ఈనెల 19న టెండర్లు తెరవబోతున్నారని ఈ ప్రక్రియను నిలువరించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది చేసిన అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. తదుపరి విచారణను వారం రోజులకు వాయిదా వేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా



గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. ప్రయోజనాలకు విరుద్ధంగా అలైన్‌మెంట్ : అమరావతి ఓఆర్ఆర్ విజయవాడ సౌత్ఈస్ట్ , నార్త్ఈస్ట్ అలైన్‌మెంట్‌లను సవాలు చేస్తూ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు కనిగంటి ఆంజనేయప్రసాద్ హైకోర్టులో పిల్ వేశారు. 'అలైన్‌మెంట్ నిర్ణయానికి ముందు డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించకుండా అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ కమిటీ ఆమోదం తీసుకోకుండా ఓఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు టెండర్లు పిలిచారని కోర్టులో వాదించారని పరిపాలనా పరమైన అనుమతులు లేవన్నారు. క్యాబినెట్ ఆమోదం లేదని కోర్టుకు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం సూచించిన అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారన్నారు. ఓఆర్ఆర్ ఆగ్నేయ, ఈశాన్య అలైన్‌మెంట్ రాష్ట్ర, రాజధాని అమరావతి ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. నైరుతి, వాయువ్య కారిడార్ అలైన్‌మెంట్లతో పోలిస్తే ఆగ్నేయ, ఈశాన్య అలైన్‌మెంట్ నిర్ణయంతో ఓఆర్ఆర్ రహదారిని 10 కి.మీ లోపలకు జరిపారన్నారు. రాజధాని అమరావతిని కేంద్రంగా తీసుకొని ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను నిర్ణయించాల్సి ఉండగా విజయవాడను కేంద్రంగా తీసుకున్నారన్నారు. అలైన్‌మెంట్ల నిర్ణయం భవిష్యత్తు తరాలకు ప్రయోజనం కలిగించేలా దూరదృష్టితో ఉండాలన్నారు. అందుకు భిన్నంగా అలైన్‌మెంట్లు ఉన్నాయి. ఈనెల 19న టెండర్లు తెరవబోతున్నారు. ఈ ప్రక్రియను నిలువరించాలని హైకోర్టును కోరారు.డీపీఆర్ ఆమోదం తర్వాతే పనులు ప్రారంభం : ఎన్‌హెచ్ఏఐ తరఫు న్యాయవాది తాండవ యోగేష్ వాదనలు వినిపించారు. రాష్ట్ర విభజన చట్టంలోని నిబంధనల ప్రకారం ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందులో భాగంగా అమరావతి ఓఆర్ఆర్‌ను కేంద్రం చేపట్టిందని తెలిపారు. రాజధాని అమరావతి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓఆర్ఆర్ అలైన్‌మెంట్లను నిర్ణయించారు.

పుల్లేటికుర్రులో వృద్ధుడి హత్య - పోలీసులకు చిక్కిన నిందితుడు



పుల్లేటికుర్రు: ఆలయ సేవ కోసం ఉదయాన్నే ఇంటి నుంచి బయలుదేరిన ఓ వృద్ధుడిని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి కత్తితో నరికి దారుణంగా హత్య చేశాడు. ఈ విషాద ఘటన అంబాజీపేట మండలం పుల్లేటికుర్రులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మార్కెట్ పాలానికి చెందిన మామిడిశెట్టి సత్యనారాయణ (71) రోజువారీ ఆచారం ప్రకారం శుక్రవారం ఉదయం గ్రామంలోని ఆలయంలో సేవ చేసేందుకు నడుచుకుంటూ వెళ్తున్నారు. అదే సమయంలో కొబ్బరి దింపులు తీసే పనిచేసే పిట్ల ప్రసాద్ అనే వ్యక్తి మద్యం మత్తులో అటుగా వచ్చాడు. ఒక్కసారిగా సత్యనారాయణపై విచక్షణారహితంగా దాడికి దిగిన ప్రసాద్, తన వద్ద ఉన్న కొబ్బరికాయలు వలిచే కత్తితో ఆయన మెడపై (పీకపై) బలంగా నరికాడు.ఈ ఆకస్మిక దాడితో తీవ్ర రక్తస్రావమైన సత్యనారాయణ అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు విడిచారు. స్థానికులు వెంటనే స్పందించి నిందితుడు ప్రసాద్‌ను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పి. గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్సై సుభాని సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడా లేదా దీని వెనుక ఏవైనా పాత కక్షలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237